నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 26-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 152 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## లారీని ఢీకొన్న బైక్..ముగ్గురు యువకుల దుర్మరణం

సంగారెడ్డి,జూలై25(( నిజం చెపుతాం న్యూస్ ) : సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. కంది మండలం తునికిళ్ల తండా శివారులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం

➤ మిగతా 2వ పేజిలో..

## ఇండియా కూటమితో పొత్తుకే ఢిల్లీ టూర్

జగన్‌పై మంత్రి పయ్యావుల విమర్శలు

➤ మిగతా 2వ పేజిలో..

# అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

- గత ప్రభుత్వ విధ్వంసం నుంచి విజయతీరాలకు
- ఆర్థిక లోటు నుంచి కోలుకునే దిశగా అడుగులు
- వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు
- ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు
- ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లు
- రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు
- వ్యవసాయానికి రూ.72,659 కోట్లు
- ఉద్యానశాఖకు రూ.737కోట్లు
- పశుసంవర్ధశాఖకు రూ.1,980కోట్లు
- రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723కోట్లు
- గృహజ్యోతికి రూ.2,418కోట్లు
- ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3836కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.29,816 కోట్లు
- రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1,525 కోట్లు
- స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 2,736 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.33,124కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,056కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.3,003కోట్లు
- బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు
- వైద్య, ఆరోగ్యం రూ. 11,468 కోట్లు



- ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు
- అడవులు, పర్యావరణం రూ.1,064 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 2,762 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- నీటిపారుదల రంగానికి రూ.22,301 కోట్లు
- విద్యకు రూ.21,292 కోట్లు
- హోంశాఖకు రూ.9,564కోట్లు
- రోడ్లు, భవనాల శాఖకు రూ.5,790 కోట్లు

హైదరాబాద్,జూలై25 ( నిజం చెపుతాం న్యూస్ )

అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం

➤ మిగతా 2వ పేజిలో..



## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానం లేదు

- బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు
- వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై అస్పష్టత
- మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ విమర్శలు
- ఓటమి తరవాత తొలిసారి అసెంబ్లీకి హాజరు

హైదరాబాద్,జూలై25( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు.

➤ మిగతా 2వ పేజిలో..

## విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

- మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్దికి కృషి
- పలు మార్గాల్లో మెట్రో విస్తరణకు నిధులు
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో మార్పు

హైదరాబాద్,జూలై25( నిజం చెపుతాం న్యూస్

విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌ను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి భారీగా రూ.10వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రూ.1,525 కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్నవారికి కార్యాలయాలకు

➤ మిగతా 2వ పేజిలో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై హైకోర్టులో విచారణ

**మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదును స్పీకర్ స్వీకరించాలని ఆదేశం**

హైదరాబాద్,జూలై25 నిజం చెపుతాం న్యూస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు అంశంపై తెలంగాణ హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలంటూ చేసిన ఫిర్యాదును స్పీకర్ తీసుకోలేదని భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ తన ఫిర్యాదును స్వీకరించేలా ఆదేశించాలని కోర్టును కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను తీసుకోవాలని, పిటిషనర్‌కు ధ్రువీకరణ రశీదు ఇవ్వాలని స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై దాఖలు చేసిన పిటిషన్‌లపైనా విచారణ జరిగింది. స్పీకర్ నిర్ణయం తీసుకోక ముందే పిటిషనర్లు కోర్టుకు వచ్చారని ఏజీ తెలిపారు. స్పీకర్ ఇండిపెండెంట్ ట్రిబ్యునల్ అని.. కోర్టుల జోక్యం ఉండదన్నారు. గతంలో సుప్రీంకోర్టు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని ఏజీ తెలిపారు. 3 నెలలైనా స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదన్నారు. వివాదం కోర్టులో ఉన్నందున స్పీకర్

➤ మిగతా 2వ పేజిలో..



## రాష్ట్రంలో మరో మూడ్రోజులు వర్షాలు

- గోదావరికి కొనసాగుతున్న వరద
- పలు జిల్లాల్లో ప్రాజెక్టులకు చేరుతున్న నీరు

హైదరాబాద్,జూలై25( నిజం చెపుతాం న్యూస్

తెలంగాణలోగత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. మరోమూడు రోజులపాటు వర్షాలు పడతాయని అంటున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ముసురు కురుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ఆయా ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, తాలిపేరు ప్రాజెక్ట్, మేడిగడ్డ బ్యారేజీ, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులలోకి ఇన్ఫ్లో అధికంగా ఉండటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అలాగే భద్రాచలం కొత్తగూడెం జిల్లాలో గోదావరి ఉధృతి క్రమక్రమంగా పెరుగుతోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది.

➤ మిగతా 2వ పేజిలో..

## ఇష్టం లేని పెళ్లి చేశారని ఆక్రోశం

- వదిన ఇద్దరు కుమార్తెల హత్య
- అనంతరం యువకుడి ఆత్మహత్య

తిరుపతి,జూలై25 నిజం చెపుతాం న్యూస్

తిరుపతి పట్టణంలో దారుణం జరిగింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని అన్న భార్య, ఇద్దరు కుమార్తెలను హత్యచేసి మరిది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన పట్టణంలోని పద్మావతి నగర్‌లో చోటు చేసుకుంది. నెల్లూరుకు చెందిన గుడిమెట్ల తిరిపిదాస్ అనే వ్యక్తి రెండేళ్ల కిందట తిరుపతికి వచ్చి పద్మావతి నగర్‌లో భార్య సునీత, ఇద్దరు పిల్లలు దేవిశ్రీ, నీరజ తో కలిసి నివాసం ఉంటున్నాడు. ప్రైవేట్ ఉద్యోగం చేసే తిరిపిదాస్‌కు మోహన్ అనే తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి 2019లో అన్నావదినలు వివాహం జరిపించారు. వివాదాల నేపథ్యంలో 2021లో మోహన్‌ను విడిచి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తనకు ఇష్టం లేని పెళ్లి చేశావంటూ తరుచూ అన్నతో గొడవ పడ్డ మోహన్ నిన్న రాత్రి వదినను, ఇద్దరు పిల్లలను గొంతుకోసం చంపి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటికి వచ్చి చూసిన అన్న తిరిపిదాస్ లోపలి దృశ్యాలను చూసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో స్థానిక పోలీసులు, ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ రవిమనోహరాచారి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ వెల్లడించారు.

## ఎపిలో ఐదేళ్లపాటు జగన్ అరచాకం

- కక్షసాధింపుతో విపక్ష నేతలపై కేసులు
- నిరాఘాటంగా అరాచక, విధ్వంస పాలన
- యధేచ్ఛగా హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు
- బాధితుల్లో కోడెల, రఘురామ, పవన్,అచ్చెన్న, అయ్యన్న,అనిత
- రఘురామ టార్చర్ చూసి జగన్ పైశాచికానందం
- అసెంబ్లీ వేదికగా అక్రమ వేధింపు కేసుల చిట్టా విడుదల
- శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు



అమరావతి,జూలై25 నిజం చెపుతాం న్యూస్

హింస, నేరప్రవృతి గల జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో అర్హత లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మెరుగైన సమాజం రావాలంటే మంచి రాజకీయ వేత్తలు అధికారంలో ఉండాలని వెల్లడించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నాలుగోరోజున ఆయన అసెంబ్లీ లో శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచక , విధ్వంస పాలన కొనసాగిందని, శాంతి భద్రతలు కరువయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఐదేండ్ల వైఎస్ జగన్ పాలనలో జరిగిన హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు, నేరాలకు సంబంధించిన అంశాలను చంద్రబాబు స్లైడ్‌ల ద్వారా వివరించారు. ప్రజాప్రతినిధులను కూడా ఎవరిని వదలలేదని ఆరోపించారు. జగన్ హయాంలో కేసులకు గురైన వారిని ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పెద్ద సంఖ్యలో పంపించారని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులందరిపైన కేసులు పెట్టి హింసించారని తెలిపారు.కోడెల శివప్రసాద్ , రఘురామకృష్ణంరాజు, పవన్‌కల్యాణ్,అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు తదితరులపై కేసులు పెట్టారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం న్యాయవ్యవస్థను కూడా వదల్లేదని ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో ప్రభుత్వమే హింసను ప్రేరేపించిందని అన్నారు. శాంతి భద్రతలు విఫలమయ్యారని వైసీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను సక్రమంగా నిర్వర్తించడంపై పూర్తి బాధ్యత తీసుకుంటుందని చంద్రబాబు ప్రకటించారు. కూటమి పాలనలో నేరాలను పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అరికడతామని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక తనపై 17 కేసులు పెట్టిందని

➤ మిగతా 2వ పేజిలో..

## బంగారు భవితకు బాటలు వేయాలి



పార్వతీపురం, జూలై 25( నిజం చెపుతాం ప్రతినిధి) : విద్యార్థి దశ నుండే ఆసక్తిగల రంగాల్లో లక్ష్యాన్ని ఏర్పరచుకొని బంగారు భవితకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. శిక్షా సప్తా విద్యా వారోత్సవాల వేడుకల్లో భాగంగా నాల్గవ రోజు స్థానిక ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, లలిత కళలు వంటి రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఆరోగ్యం కోసం మంచి ఆహార అలవాట్లు, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. రక్త హీనత లోపం తలెత్తకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన ప్రార్థనా గీతాలు, నాడు – నేడు నాటిక, సామూహిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శిక్షా సప్తా విద్యా వారోత్సవాల వేడుక నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాధికారి జి.పగడాలమ్మ, ఎమ్ ఈ ఓ కె.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పీవీ.ప్రసాద్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## చెరువుల్లో ఆక్రమణలు తొలగించండి



- **చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్లపై దర్యాప్తు చేయించండి**
- **లక్ష్మినాయుడు చెరువు, నెల్లి చెరువు, లంకెల చెరువు, బిళ్ళబంద ల్లో ఆక్రమణలు తొలగించాలి**
- **చెరువుల్లో పక్కాభవనాలు నిర్మాణాలు జరుగుతున్న చర్యలు తీసుకోలేదు**
- **పార్వతీపురం తాసిల్దారును కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు**

పార్వతీపురం జూలై 25,(నిజం చెపుతాం ప్రతినిధి) :పార్వతీపురంలోని చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్లి వెంకట రమణారావు, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు సిగడాం భాస్కరరావు, జిల్లా అధికార ప్రతినిధి రేజేటి దయామణి తదితరులు కోరారు. గురువారం పార్వతీపురం తాసిల్దార్ కే. ఆనంద్ రావును కలిసి వారు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువుల విషయమై చర్చించారు. పార్వతీపురం లోని నెల్లిచెరువు, లంకెల చెరువు, లక్ష్మీ నాయుడు చెరువు, దేవుడి బంధ, బిళ్ళ బంధ, కొత్తచెరువు, కోదువానిబంధ, సంఘం నాయుడు చెరువు, కామయ్య బంధ, వరహాలు గెడ్డ తదితరవి ఆక్రమణలకు గురయ్యాయన్నారు. తక్షణమే వాటిలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా చెరువుల్లో పక్కా భవనాలు నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్ల పై దర్యాప్తు జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్వతీపురాన్ని జిల్లాగా ప్రకటించాక స్థలాలు ధరలు, పెరగడంతో అక్రమార్కులు ఇష్టానుసారంగా చెరువులను ఆక్రమించారన్నారు. ఆయా చెరువులో ఆక్రమణలు తొలగించి సాగు, తాగునీటికి ఉపకరించే చెరువులను సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నాయుడు చెరువులో 54 లంకెల చెరువులో 16 ఆక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు.నెల్లి చెరువులో ముగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. చెరువుల్లో ఆక్రమణలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీతో పాటు చెరువుల్లో స్థలాల ఆక్రమణల వెనుక తాసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ ఏర్పాటుకు నిధులు ఇవ్వండి- ఎంఎల్ఏ పార్థసారథి



ఆదోని జూలై25 (నిజం చెబుతాం) పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు సహకారం అందించి, నిధులుకేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిత్ కిషోర్ ను ఆదోని శాసనసభ్యులు పార్థసారథి కోరారు. గురువారం మంగళగిరిలో ఏపీఐఐసీ కార్యాలయంలో ఎం,డి ని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కలిసి ఆదోని పట్టణంలో ఆటోనగర్ ఆవశ్యకత గురించి వివరించారు. ఆదోని పట్టణంలో సుమారు 10 వేల మంది వాహనాలను మరమ్మతులు చేసే కార్మికులు ఉన్నారని వారి తక్షణ అవసరం కోసం ప్రభుత్వం పెద్దపీఠ వేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో వాహన మరమ్మతులదారులు ఏపీఐఐసీ కి 33 లక్షలు వీరి వాటాగా కూడా చెల్లించినట్లు గుర్తుచేశారు. ఆటోనగర్ ఏర్పాటు కొరకు పట్టణంలో స్థల సేకరణ చేసి, వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యలేపై హైకోర్టులో విచారణ

➢ మొదటి పేజి తరువాయి

పిటిషన్లను పరిశీలించలేదని ఏజీ వివరించారు. స్పీకర్ కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తూ ఉండొచ్చన్నారు. తదుపరి విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది.

# ఏపిలో ఐదేళ్లపాటు జగన్ అరచాకం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలీస్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం పూర్తిగా విధ్వంసం చేసిందని మండిపడ్డారు. బాబ్లీ కేసు తప్ప తనపై గతంలో ఎప్పుడూ కేసులు లేవని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై 7 కేసులు పెట్టారని గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని విమర్శించారు. కక్ష సాధింపు చర్యలకు గతంలో పోలీసులు ఆయుధంగా మారారని, ప్రభుత్వంతో పోలీసులు కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారని అన్నారు.వైసీపీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్‌లు ఉండవు.. వీఆర్‌లో ఉంచేవారని తెలిపారు. ఐదేళ్లపాటు వీఆర్‌లో ఉన్న అధికారులు కూడా ఉన్నారని అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విపక్ష నేతలను అణచివేసే కుట్ర చేశారన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 60కి పైగా కేసులు పెట్టారని, పల్లా శ్రీనివాసరావు ఇంటిని కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పులివెందులలో పోటీ చేసిన రవీంద్రనాథ్‌ను జైల్లో పెట్టారన్నారు. సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయంటూ.. ధూళిపాళ్ల నరేంద్రను జైలులో పెట్టారని చెప్పారు. ప్రభుత్వ అధికారులపై దాడుల నెపంతో కూన రవికుమార్‌పై కేసు పెట్టారని తెలిపారు.మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారు. ఫర్నీచర్ దుర్వినియోగం చేశారని దివంగత నేత కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారు. అవమాన భారంతో బతకలేక కోడెల ఆత్మహత్య చేసుకున్నారు. నాటి సీఎం జగన్ ఇంట్లో ఇప్పటికి కూడా ప్రభుత్వ ఫర్నీచర్ ఉంది. వంగలపూడి అనితపై అట్రాసిటీ కేసు పెట్టారు. అయ్యన్న పాత్రుడుపై అట్రాసిటీ, అత్యాచారయత్నం కేసు పెట్టారు. అచ్చెన్నాయుడు ఆరోగ్యం సరిగా లేకున్నా,పైల్ ఆపరేషన్ చేయించుకుని బాధపడుతున్న సంగతి తెలిసీ 600 కి.మీ. వాహనంలో తిప్పారు. రఘురామరాజును లాకప్‌లో చిత్రహింసలు పెట్టారు. రఘురామను సొంత నియోజకవర్గానికి వెళ్లకుండా చేశారు. చిత్రహింసల వీడియో చూసి నాటి సీఎం పైశాచిక ఆనందం పొందారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సంబంధం లేకపోయినా పేపర్ లీక్ అయిందని పొంగూరు నారాయణపై కేసు పెట్టారు. న్యాయమూర్తుల పైనా ఫేక్ పోస్ట్‌లు పెట్టారు. టీడీపీ, జనసేన కార్యాలయాల పై దాడులు చేశారు. జై జగన్ అనలేదని తోట చంద్రయ్యను చంపారు. వైసీపీ ప్రభుత్వం అక్రమంగా జీవో1 తీసుకువచ్చింది. టీడీపీ నేతలపై 591 కేసులు పెట్టారు, 162 మందిని అరెస్ట్ చేశారు. మా కార్యకర్తలపై1969 కేసులు పెట్టారు, 2370 మందిని అరెస్ట్ చేశారు. జనసేన నేతలు, కార్యకర్తలపై 206 కేసులు పెట్టారు. సొంత చెల్లి షర్మిలపై కూడా 2 కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యా యని వైసీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపుతున్నారు. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించడం మా బాధ్యత. తప్పుడు రాజకీయాలు చేస్తే సహించం‘ అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దుష్ట విధానం లేదు

➢ మొదటి పేజి తరువాయి

రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు‘ అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

# రాష్ట్రంలో మరో మూడ్రోజులు వర్షాలు

➢ మొదటి పేజి తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు/ 1045 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 316.710 మీ/1,039.075 అడుగులకు చేరింది. అలాగే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిలువ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 6.263 టీఎంసీలుగా (64.85?) కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 2,06,000 క్యూసెక్కులు ఇన్ ఎ÷–లో వచ్చి చేరింది. ఔట్‌ఫ్లో 1,97,914 క్యూసెక్కులుగా ఉంది. దీంతో అధికారులు జూరాల ప్రాజెక్టు 46 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే శ్రీశైలం వైపు 1,93,803 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో తాలిపేరు ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహనం కొనసాగుతోంది. వరద ఉధృతి అధికంగా ఉండటంతో అధికారులు ప్రాజెక్టు 25 గేట్లను ఎత్తివేసి 16038 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్ ఎ÷–లో 15862 క్యూసెక్కులుగా ఉంది. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి స్వల్పంగా పెరుగుతోంది. దిగువన ఉన్న శబరి నది పోటు వేయడంతో గోదావరికి వరద స్వల్పంగా పెరుగుతోంది. ప్రస్తుతం 46.6 అడుగుల వద్ద గోదావరి ప్రవహిస్తోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నిర్మల్ జిల్లాలోని బాసర వద్ద గోదావరి పొంగిపొర్లుతోంది. భారీగా ప్రవాహం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు, మత్స్యకారులు నది వైపు వెళ్లకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో బాసర సరస్వతీ దేవి పుణ్యక్ష క్షేత్రం భక్తులు లేక బోసిపోతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మేడిగడ్డ బ్యారేజీ దగ్గర వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీ ఇన్ ఎ÷–లో, ఔట్ ఎ÷–లో 7,71,580 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీకి వరద పోటెత్తడంతో అధికారులు 85 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంచిర్యాల జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద పోటెత్తింది.

# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

➢ మొదటి పేజి తరువాయి

దగ్గరగా, శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణాన్ని నగరం చుట్టూ ప్రోత్సహిస్తాం. ఈ టౌన్‌షిప్ లలో సరసమైన ధరల్లో పేద, మధ్యతరగతి వారికి అనుకూలమైన నివాసగృహాల నిర్మాణాలను అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉంది. వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతో పాటు నగరంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ప్రభుత్వం 78.4 కి.మీ. పొడవున్న 5 అదనపు కారిడార్లను రూ.24,042 కోట్లతో అభివృద్ధి పరుస్తుంది. ఇందులోభాగంగా మెట్రో రైలును పాతనగరానికి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ప్రస్తుతమున్న కారిడార్లను నాగోలు నుంచి ఎల్.బి.నగర్ వరకు విస్తరిస్తాం. నాగోలు, ఎల్.బి నగర్, చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ ఛేంజ్ స్టేషన్లగా అభివృద్ధి చేస్తాం. మియాపూర్ నుంచి పటాన్ చెరువుకు, ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలని కూడా ప్రణాళిక సిద్ధం చేశాం. హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తాం. ఔటర్ రింగు రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తాం. ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి. పట్టణ విపత్తులను నివారించడానికి, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యత హైదరాబాద్ విపత్తు నివారణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ చేస్తుంది.

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

➢ మొదటి పేజి తరువాయి

తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్నిరంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెట్టారు. రూ.2,91,159కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా చెప్పారు. పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26.216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్‌ను తిరిగి ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికే సింహభాగం ప్రకటించారు. రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ చరిత్రలో వ్యవసాయరంగానికి ఇది ఒక మైలురాయి అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని, బడ్జెట్‌అంటే.. కేవలం అంకెల సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా అంటూ ప్రకటించారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వేలు అందించే బృహత్తర కార్యక్రమం చేపడతాం అని అన్నారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. ఆయిల్‌పామ్ రైతులకు అవసరమైన సాయం అందిస్తాం. 2024–25 సంవత్సరానికి రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగ్గా.. 23,131 ఎకరాలకు అనుమతులిచ్చాం‘ అని భట్టి విక్రమార్క చెప్పారు.

# ఇండియా కూటమితో పొత్తుకే ఢిల్లీ టూర్

### జగన్‌పై మంత్రి పయ్యావుల విమర్శలు

అమరావతి,జూలై25

ఇండియా కూటమితో పొత్తు కోసమే వైకాపా అధ్యక్షుడు జగన్ దిల్లీ వెళ్లినట్లు ఉందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శాసనసభ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. దిల్లీ నుంచి అమరావతికి వచ్చిన జగన్ అసెంబ్లీకి రావాలి. ఆయన చెబుతున్న రాజకీయ హత్యల వివరాలు సభలో పెట్టాలి. ఆ అంశంపై చర్చించి సమాధానం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దిల్లీ రోడ్లపై ఏపీలో శాంతిభద్రతల గురించి గగ్గోలు పెట్టడం దేనికి అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. ఇవాళే ఆ అంశంపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం అని పయ్యావుల తెలిపారు.

## లారీని ఢీకొన్న బైక్..ముగ్గురు యువకుల దుర్మరణం

➢ మొదటి పేజి తరువాయి

పాలయ్యారు. నాందేడ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే చనిపోయారు. మృతులను పుల్కల్ మండలం గంగోజీపేటకు చెందిన సందీప్, నవీన్, అభిషేక్‌గా గుర్తించారు. ఈ ముగ్గురూ అక్షయపాత్రలో డెలివరీ బాయ్స్‌గా పనిచేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. పోలీసులు వెంటనే చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద

### 42 గేట్లు ఎత్తి నీటి విడుదల

మహబూబ్‌నగర్,జూలై25( గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తివేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2.06 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. జలాశయం నుంచి 1.97 లక్షల క్యూక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో స్పిల్‌వే ద్వారా 1.69 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 24,201 క్యూసెక్కులు, నెట్టెంపాడు లిఫ్ట్‌కు 1500 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.జూరాల పూర్తిస్థాయి నీటిట్టం 318.51 మీటర్లు కాగా ఇప్పుడు 316.71 మీటర్ల వద్ద నీరు ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టులో 9.65 టీఎంసీల నీటి నిల్వకుగాను ప్రస్తుతం 6.23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఇక ఎగువన మహారాష్ట్రలో ఉన్న ఆల్మట్టి నుంచి 2.25 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తున్నది.

## వీరేపల్లి నరసింహ రావు కు ఘన నివాళిబినల్లమోతు భాస్కర్ రావు గారు..



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ టౌన్ షాబు నగర్ కు చెందిన వీరేపల్లి నరసింహ రావు ఇటీవలే అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందారు. కాగా ఈ రోజు వారి పెద్ద కర్మ చైతన్య నగర్ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో జరిగినది. కాగా ఈ పెద్దకర్మకు మాజీ ఎం.ఎల్.ఎ %ఢ% బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని వీరేపల్లి నరసింహ రావు గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ నిర్యాణములో పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గుడిసె జానకమ్మదుర్గాప్రసాద్, మధు (బాచి), క్రాంతి కుమార్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి కీ ఘన నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం). త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందారు. కాగా ఈ రోజు వారి పెద్ద కర్మ దుగ్గేపల్లి వారి స్వగృహము నందు జరిగినది. ఈ పెద్దకర్మకు మాజీ %మీూా ఢ% టిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని వెంకట్ రెడ్డి గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.. వారి వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకోల శ్రీధర్ రెడ్డి, మర్ల చంద్రా రెడ్డి, రామచంద్రయ్య మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపైు అవగాహన



తిరుమలగిరి సాగర్ జులై 25(నిజం చెప్తాం న్యూస్):-

శీతల తండాలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే... సీజనల్ వ్యాధులపై అవగాహన.. గురువారం ఇంటింటికి ఫీవర్ సర్వేలో భాగంగా ఏఎన్ఎం కె . సరిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి తొట్లను శుభ్రం చేయాలని , నిల్వ ఉన్న నీటిని తీసివేసి ఉపయోగం లేని గాబులను బోర్లించాలని సూచించారు . ఇంటింటికి ఫీవర్ సర్వేలో భాగంగా అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలి




మునుగోడు 25 (నిజం చెబుతాం): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి.కే ఎం .యు .మునుగోడు మండల సమితి సమావేశం కామ్రేడ్ ఉప్పునూతలరమేష్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలసమస్యలపై ఈనెల 29న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీకార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2. లక్షల70 వేల కోట్లు కేటాయించాలని గ్రామీణ మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజువారి వేతనం 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతం కూలీలకుఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని గత ప్రభుత్వంలో నిర్మించినడబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు పంచాలని నూతన రేషన్ కార్డులు , వృద్ధాప్య పెన్షన్లు, వితంతువుల పెన్షన్లు, ఒంటరి మహిళల పెన్షన్ కూలీలకు కూలి బంద్ పథకం కింద సంవత్సరానికి 10000పదివేలు ఇవ్వాలని ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కాయతి వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను, నాయకులు కే రాములు, పి జానయ్య,పి యాదయ్య, ఆర్ పరమేశ పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎంపీడీవో కు వినతి పత్రం

చౌటుప్పల్,జూన్25(నిజంచెపుతాం):



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని చౌటుప్పల్ ఎంపిడిఓ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మిక వేతనాలు సమయానికి ఇవ్వకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతూ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.కావున అతి తొందరగా పెండింగ్ వేతనాలు ఇవ్వాలని అట్లాగే ప్రతి నెల పారిశుద్ధ మెటీరియల్ ఇవ్వాలని కొన్ని గ్రామపంచాయతీలో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సందర్భం ఉందన్నారు. మెటీరియల్ కూడా ప్రతి నెల ఇవ్వాల్సిందిగా కోరారు.అంతేకాకూడా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వివిధ డిమాండ్స్ తో నవినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మాంద్ర శీను,ఎలివేటి నరసింహ,రామచంద్రం, ఉట్కూరి రమేష్,భాగ్యమ్మ, పప్పు,లింగస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి



అశాస్త్రీయమైన జీవో నెంబర్ 50ను రద్దు చేయాలి

చౌటుప్పల్ బార అసోసియేషన్

చౌటుప్పల్,జులై25 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు న్యాయవాదుల రెండవ రోజు ధర్నా నిర్వహించారు. అదేవిధంగా సంబంధిత అధికారులందరికీ పోస్ట్ కార్డు పంపారు.ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవిన్యూ డివిజన్ చౌటుప్పల్ అని ఏసీపి కార్యాలయం, మున్సిపాలిటీ కేంద్రం, జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ సబ్ కోర్ట్ ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. కావున సబ్ కోర్ట్ ను చౌటుప్పల్ లో ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు మరియు న్యాయవాదులకు అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపినారు.జీవో నెంబర్ 50 రామన్నపేటలో సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తూ వెలుబడిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు.60% కేసులు ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదు అని 40% కేసులు ఉన్నటువంటి రామన్నపేట కోర్టుకి సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ కి అన్యాయం జరిగిందని వాపోయారు.చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, ట్రెజరర్ పీ.మైపాల్ రెడ్డి,ఎగ్జిట్ కమిటీ సభ్యులు జై శేఖర్,జె.శ్రీశైలం, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తి రెడ్డి, ఎలమోని శ్రీనివాస్,తడక మోహన్,బాల్యం వెంకట చలపతి,పి. బిక్షమయ్య,వాకటి నరసింహారెడ్డి,బడుగు శ్రీకాంత్,డి.శ్రీశైలం,పాల పరమేష్,ఎండి ఖయ్యూం పాషా, రాఘవేంద్ర,మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ప్రతాప్ ను పరామర్శించిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25 (నిజం చెపుతాం)

వేములపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పందిరి ప్రతాప్ (63 సంవత్సరాలు) మూడు రోజుల క్రితం సూర్యాపేట లో స్వంత పని నిమిత్తం వెళ్ళగా అకస్మాత్తుగా వచ్చిన హై బీపీ తో తన ద్విచక్ర వాహనంపై నుంచి కిందికి జారిపడగా తలకు తీవ్ర గాయమై సూర్యాపేటలో ఉన్న గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం చేరారు. ప్రస్తుతం పందిరి ప్రతాప్ కోమాలోకి వెళ్లారు. కాగా ఈ రోజు వారిని మాజీ ఎం ఎల్ ఏ %ఢ% బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు గారు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వైద్యులను ప్రతాప్ కు అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఉద్యమ నాయకులు %ఢ% బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మాలి శంకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగవెల్లి శంకర్, నాయకులు గుండెబోయిన లక్ష్మయ్య, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పందిరి శ్రీనివాస్, మన్నెం శివ మరియు పందిరి ప్రతాప్ కుమారులు సురేందర్, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బడ్జెట్ కెటాయింపుల్లో బీసీలకు అన్యాయం.



-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం). తెలంగాణ శాసనసభ 2024- 25 బడ్జెట్లలో బీసీలకు అన్యాయం జరిగిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సైతం ఈరోజు ప్రవేశపెట్టిన శాసన సభ బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేయడం అన్యాయం చేస్తూ బీసీలను ఉద్ధరించే పార్టీ బీసీల అభివృద్ధికి పాడుపడే పార్టీ అని ప్రగల్భాలపలికి గొప్పలు చెప్పి 60 శాతం పైగా ఉన్న జనాభాకు కేవలం 9000 పైచిలుకు బడ్జెట్ కేటాయించడాన్ని తప్పుపట్టారు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామంటూ రాష్ట్ర సర్కార్ ఇప్పుడు చేసింది ఏందని రాజకీయ ఉనికి కోసం బీసీల ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకోవడమే ఉద్దేశంగా మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంత అన్యాయం చేయడం సహేతువు కాదన్నారు ఇటీవల కేంద్ర బడ్జెట్ పై స్పందించిన అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు బీసీలకు జరిగిన అన్యాయం పై తమ వైఖరి ఏమిటో చెప్పాలన్నారు కేంద్ర బడ్జెట్ పై మీరు స్పందించిన తరహాలో బడ్జెట్ సవరణ చేసి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అంతా గమనిస్తున్న బీసీ సమాజం త్వరలో రామన్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కర్నాటి శివరామకృష్ణ నియోజకవర్గ అధ్యక్షులు పోగుల నరసింహ గౌడ సంఘం జిల్లా నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్ బీసీ సంఘం నాయకులు గోపి ,సంతోష్ ,సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట ఇది రైతుల బడ్జెట్



కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం జులై 25 (నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజాపాలనకు నిదర్శనం ప్రజారంజక బడ్జెట్. రు.2,91,159 కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమం తో పాటు అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. వ్యవసాయానికి ,అనుబంధ రంగాలకు లక్ష కోట్ల వరకు నిధులు కేటాయించి రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకుంది. పంట రుణాల మాఫీ,రైతు భరోసా,రైతు బీమా,పశువర్ధ శాఖకు,హార్టికల్చర్,కు ఎక్కువ ప్రాధాన్య ఇచ్చిన రైతు బడ్జెట్.గత ప్రభుత్వం కంటే విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయింపు శుభ పరిణామం.ప్రజా ఆరోగ్యం, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బలహీన వర్గాల సంక్షేమం కోసం 6 ఆరు గ్యారెంటీల హమీల అమలు కోసం బడ్జెట్ లో స్పష్టతనిచ్చింది.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25 (నిజం చెపుతాం)

ఈ రోజు సానిక మిర్యాలగూడ 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో బీజేవైఎం నాయకుల ని ముందస్తు గా అరెస్టు చేశారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిలంచెర్ల అభి మాట్లాడుతూ ముందస్తు అరెస్టుపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి నిరుద్యోగ సమస్యల పరిష్కారంపై లేదు, నేడు బీజేవైఎం ఆధ్వర్యంలో జరిగేటువంటి కార్గిల్ విజయ్ దివాస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ విజయోత్సవాలు జరుపుకునే కార్యక్రమాలకు కూడా ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక ఈ ముందస్తు అరెస్టులను చేయడం చాలా బాధాకరం, ఈ దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న కూడా ఈ ప్రభుత్వం అరెస్టు చేయడం ఎంతో దురదృష్టకరం, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాల్సింది పోయి, నిలువెల్లా జాతీయ భావాలతో ఉన్నటువంటి భారతీయ జనతా యువమోర్చా నాయకులను ఇలా ముందస్తు అరెస్టు చేయడం అమరవీరులను అవమానించడం తప్ప మరి ఇంకొకటి లేదు, ఎన్ని అరెస్టులు చేసినా రాష్ట్రవ్యాప్తంగా ఈ యొక్క కార్యక్రమాలను నిర్వహిస్తామని, నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్యాయం గా అరెస్టు చేసిన యువ మోర్చా నాయకులను వెంటనే విడుదల చేయాలని, యువ మోర్చా చేసే కార్యక్రమాలని ఏ పోలీసు అరెస్టులు కేసులు ఆపలేవని,25వ తారీకు సాయంత్రం కాగడాలతో కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర సైనికులకు నివాళులు అర్పిస్తామని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరుకు యువ మోర్చా చేసే ఉద్యమాన్ని ఏ అక్రమ కేసులు నిర్బంధలు అపలేవు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మేడి నవీన్ పట్టణ ఉపాధ్యక్షులు చిత్రాల అజయ్ పట్టణ ఉపాధ్యక్షులు మోదాల అశోక్ పట్టణ కార్యదర్శి అక్షయ్ పాల్గొనడం జరిగింది

## నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ





సంస్థాన్ నారాయణపురం జులై 25 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కోర్ర తండా,బోటిమీద తండా,కడపగండి తండా,లలో నాటు సారా తయారు చేసే స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు చేశారు.ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తుల నుండి నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసులు చేశారు.నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం,ప్లాస్టిక్ డ్రమ్ములు,పాత్రలు ధ్వంసం చేశారు. ప్రజలలో నాటు సారా నిర్మూలనకు అవగాహన ర్యాలీను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్,ఎస్ఐ ఎన్ శంకర్,డిటిఫ్ యాదాద్రి భువనగిరి సీఐ బి రాధాకృష్ణ,నారాయణపురం ఎస్సై జగన్,భువనగిరి ఎక్సైజ్ సీఐ,మోత్కూరు సిఐ,ఆలేరు సిఐ,తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే గారి తనయుడు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం) ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు శుభకార్యాలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ తనయులు యువ నాయకులు లిబత్తుల సాయి ప్రసన్న కుమార్ కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్.

## ప్రింటింగ్ చీరలు నిలిపివేయాలి..పద్మశ్రీ మల్లేశం

ఆలేరు జులై 25 (నిజం చెపుతాం)




ఛలో పోచంపల్లి కార్యక్రమాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత చింతకింది మల్లేశం,ఆలేరు పట్టణ పద్మశాలి అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,తాజా మాజీ అధ్యక్షులు బింగి నరసింహులు పూలమాలలు వేసి చేనేత కళాకారులతో కలిసి భారీ ర్యాలీగా స్వామి వివేకానంద విగ్రహం వరకు చేనేత రహిత ప్రింటింగ్ చీరలను,చేనేత చట్టం 1986 అమలు కై ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నినాదాలు చేస్తూ చేనేత కళాకారులు 300 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం మాట్లాడుతూ ప్రింటింగ్ చీరల వలన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి 1986 చట్టం ప్రకారం ప్రింటింగ్ చీరలను ఆపాలని ఆయన కోరారు.ప్రింటింగ్ చీరల వల్ల చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి,కుటుంబం గడవడమే కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆలేరు మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు,పద్మ సుదర్శన్,బడుగు జహంగీర్,ఆడెపు బాలస్వామి,గుజ్జ అశోక్,బేతి శ్రీనివాసు, భోగ సంతోష్,భోగ వెంకటచలం,ఎలగందుల యాదగిరి,రేగోటి వెంకటేష్,మెరుగు శ్రీధర్,రచ్చ దత్తు,ఎలగందుల ఉమా ఋషి,సత్య ఋషి, చిట్టిమిల్ల వెంకటేష్,గట్టు రాజు,కటకం లక్ష్మణ్,చింతకింది గిరి,చింతకింది కృష్ణ మూర్తి,అమృతం నర్సింలు,ఏల వెంకటేష్ ఏల చంద్రమౌళి,రచ్చ హనుమంతు,గుండు విట్టల్,బేతి ఉప్పలయ్య,చింతకింది సత్యనారాయణ,చందా ఉపేందర్ చిటిమిల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జొన్నలగడ్డ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం).



ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాద్దర్ పల్లి మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల స్వరంగ మార్గమును నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి..జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 25(నిజం చెపుతాం). సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున కలిసి బుధవారం ఉదయం హైదరాబాద్లోని నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించారు: 1. లిశ్రీశైలం సొరంగమార్గంలి: దీనికి నిధులు కేటాయించాలని కోరారు. 2. లిపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన లిలిదిండి ఎత్తిపోతల పథకంలి: దీని డి పి ఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. 3. లిమూసి కుడి ఎడమ కాలువలులి: వీటిని రిపేర్ చేసి ఆధునికరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంలో వారు ఆ ప్రాంతాల అభివృద్ధి అవసరాలను మరియు ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

## ఖద్దర్ తొడిగే రాజకీయ నాయకులు ఖద్దరు నేసిన నేతన్నను మర్చిపోతే ఎలా -మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 25(నిజం చెపుతాం). భూమి మీద మానవుడు ప్రాచీన కాలం నుండి వస్త్రాలు ధరించడం ప్రారంభించారు. మానవ నాగరికత ఎదగడంతో, ప్రజలు ప్రకృతిలో అందుబాటులో ఉన్న పదార్థాల నుండి వస్త్రాలను తయారు చేయడం మొదలు పెట్టారు. భారతదేశంలో నేతన్నలు అనేక శతాబ్దాలుగా వస్త్రాలు నేయడం ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. నేతన్నలు సంప్రదాయ ముడిపదార్థాలు, మరియు పరికరాలను ఉపయోగించి ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలకు తగిన మద్దతు ఇవ్వడంలో కొంత వెనుకబడ్డాయి. నేతన్నలు ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాలను తగ్గించేందుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు, బడ్జెట్ కేటాయింపులు అవసరమని పదే పదే ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నేతన్నలు తరచుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మరియు అనేక మంది ఈ కష్టాలను అధిగమించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను ఆదుకునే విధానాలను ఇంకా సరిగా అమలు చేయలేదు. నేతన్నలకు అవసరమైన సాంకేతికత, మార్కెట్ సదుపాయాలు, మరియు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారిని ఆదుకోవాలి. ఈ సందేశం పూర్తిగా నేతన్నలు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రతిబింబిస్తుంది. నేతన్నల జీవితాల్లో మార్పు తేవడానికి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే నేతన్నలు సురక్షితంగా, గౌరవంగా జీవించగలుగుతారు.

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరపాలని డి ఎం హెచ్ ఓ కి వినతిపత్రం

-మిర్యాలగూడ బీసీ సంఘం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 25(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సింహాద్రి గీతావాణి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రం ద్వారా, మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపులు నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా, గత కొంతకాలంగా ఇలాంటి క్యాంపులు నిర్వహించకుండా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో, మిర్యాలగూడ బీసీ సంఘం కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, నిడిగొండ వెంకటేశం, బీరప్ప, కుమార్, బిక్షాలు యాదవ్, మరియు ఆసుపత్రి సిబ్బంది ఎం వెంకయ్య, హెచ్ ఓ, వి సత్యనారాయణ రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, కుటుంబ నియంత్రణ పై అవగాహన పెంచడమేకాక, ఆరోగ్య కార్యక్రమాలకు కూడా ప్రజల దృష్టిని ఆకర్షించడం జరిగింది.

## భీమవరం సూర్యాపేట ప్రధాన రహదారి మరమత్తులు.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 25 (నిజం చెపుతాం)

ఈరోజు భీమవరం సూర్యాపేట మైన్ రోడ్డు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వెంటనే స్పందించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ .. ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించి రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా మట్టి మరియు బీటీ ఏర్పాటు చేయించి నేరుగా వెళ్లి మరమ్మత్తు పనులను పర్యవేక్షించి అధికారులకు చూసించడం జరిగింది... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్



రాజాపేట,జూలై25(నిజంచెపుతాం)రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుధాకర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, బీఆర్ఎస్ మండలం సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్,ఎర్రగోకుల జశ్వంత్, రెడ్డబోయిన రాజు,గొడుగు రాజు,మల్కల రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేదాం...



ఆశించే స్థాయి నుంచి.. శాసించే స్థాయికి బీసీలు ఎదగాలి దేశమంతా బీసీ ఉద్యమం చేయాలి.. ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగేర వేదాం...

ఆగస్టు 7న పంజాబ్ లోని అమృత్ సర్ లో జరిగే అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరణ

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై 25(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్ పూర్ చౌరస్తా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అధ్యక్షతన..జాతీయ ఓబీసీ 9వ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ 9వ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలనే సంకల్పంతో దేశమంతా బీసీ ఉద్యమాన్ని విస్తరించి, ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగురవేసేందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని, మన చెమట చుక్కల ద్వారా మన నెత్తుటిని చిందించి దేశ సంపదను సృష్టించే మనం, అన్ని రంగాల్లో వెనుకబడడానికి కారణం చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సాబన్ కార్ వెంకటేష్, అశోక చారి,బోజ్జ సాంబేష్,విశ్వకర్మ సంఘం జిల్లా నాయకులు, దేవరకొండ నరసింహ చారి,గాజుల క్రాంతి కుమార్ తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆఫీస్ దగ్గర జగదేపూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి పై వెంటనే బి.టి రోడ్ వేయాలి

- సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 25(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని జగదేపూర్ రోడ్డు గుంతల మయంగా మారిన రోడ్డును మరియు ఆర్డిఓ ఆఫీస్ పక్కన ఉన్న రైల్వే గుంతలుగా పడి సపోర్టింగ్ ఇనుప రేకులు యాక్సిడెంట్ జరుగుతున్నది. పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. కరీంనగర్ సిద్దిపేట్ భారీ వాహనాలు వెళ్లడంతో నాసిరకం రోడ్లు వేసి ఆరు నెలలకే రోడ్లు యధావిధిగా గుంతలు పడుతూ.. ఆటోలకు బైక్ లకు యాక్సిడెంట్ అయి ప్రమాదాల గురై కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారు, ఆటోలు బైకులు టైర్లు ఇంజన్లు రిపేర్ అవుతున్నది ఇప్పటికైనా అధికారులు స్పందించి జగదేపూర్ చౌరస్తా నుండి హనుమాపురం పోయే వరకు బీటి రోడ్డు నాణ్యతలో నిర్మించాలని అధికారులకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వనం రాజు పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య వల్దాస్ అంజయ్య చింతల శివ ఈర్ల రాహుల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

గొల్ల,కురుమల మేధావుల ఫోరం రాష్ట్ర నేత డాక్టర్ గవ్వల జంగయ్య



యాదగిరిగుట్ట,జూలై 25 (నిజంచెపుతాం)ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు త్వరలో జరగనున్న రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గొల్ల, కురుమల మేధావుల ఫోరం రాష్ట్ర నేత డాక్టర్ గవ్వల జంగయ్య గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాల్లో గొల్ల, కురుమలకు మంత్రి వర్గంలో చోటు ఉండేదని, గత సంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ జీవితం, సేవతత్పరుడిగా పేరుగాంచిన అయిలయ్య మంత్రిగా అవకాశం కల్పించాలన్నారు. సుమారు 25 శాతం కలిగిన గొల్ల, కురుమలకు సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఉందన్నారు.

## దళితులు సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 25(నిజం చెపుతాం)

గత 60, 65 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా హన్మాపురం గ్రామ దళితులందరికీ వెంటనే పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలోని దళితులు సాగు చేసుకుంటున్న సర్వే నెంబరు 87 లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ్మా, రైతులతో కలిసి పరిశీలన చేసినా అనంతరం నిర్వహించిన సదస్సులో నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87 లోని 15 ఎకరాల 12 గంటల భూమిని 14 ఎస్సీ కుటుంబాలకు చెందిన 29 మంది సేద్యం చేసుకుంటున్నారని వారందరికీ ప్రభుత్వము వెంటనే నూతన పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. అనంతరం నూతన పాసుబుక్కుల సాధన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బిచ్చాల మహేందర్,ప్రధాన కార్యదర్శిగా మూడుగుల రాజు,గౌరవ అధ్యక్షులుగా మూడుగుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా బండారి రామచందర్,సహాయ కార్యదర్శిగా చందుపట్ల మల్లయ్య,కార్యవర్గ సభ్యులుగా బిచ్చాల మైసయ్య,మూడ్గుల వెంకటయ్య,మూడ్గుల బాల్ నరసింహ,బండారి జీవన్ రావ్,బిచ్చాల పరుశరాములు,పొట్ట జగన్ ఎన్నుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముదుగుల బాలరాజు, బాల్ నరసింహ, మైసయ్య,కొండలు ప్రభాకర్,ఉప్పలయ్య, మహేష్,వెంకన్న, బిక్షపతి,రమేష్, నరసయ్య,మైసయ్య, కొండలు,రాజు, ఉప్పలయ్య, సుధాకర్, నరసింహ,పెంటయ్య, బిక్షపతి,లక్ష్మి,పరమేష్, కొండల్,సీతారాములు, మైసయ్య,జయమ్మ, లింగయ్య,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 25(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సామాజిక కార్యకర్త, హక్కుల నాయకుడు, సీనియర్ జర్నలిస్టు,మూడ నమ్మకాల నిర్మూలనకు, కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో సాధన కోసం కృషి చేస్తున్న కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘణంగా నిర్వహించారు. మొదట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ,వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, టీ.పి.సి.సి మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ లు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న కొడారి వెంకటేష్,భవిష్యత్తులో మరిన్ని సామాజిక ఉద్యమాలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాలని కోరుతూ ఆశీర్వదించారు. పుట్టినరోజు కార్యక్రమంలో వికలాంగుల హక్కుల మహిళా అధ్యక్షురాలు కొత్త లలిత,జిల్లా నాయకులు జాగిల్లపురం అయిలయ్య, సింగారం రమేష్,కాటపల్లి రజిత, ఇంజ పద్మ,మచ్చ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి నిదర్శనం

**వెంకంభావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జర్పుల వినోద్**



సంస్థాన్ నారాయణపురం,జులై 25 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందని వెంకంభావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జరుపుల వినోద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బడ్జెట్లో ముఖ్యమైన రంగాలన్నిటికీ ప్రాధాన్యత ఇచ్చారని తెలియజేశారు. దేశ రక్షణ వ్యవస్థకు,యువతకు ఉద్యోగ అవకాశాలకు,టూరిజం,చిన్న పరిశ్రమల మౌలిక సదుపాయాలకు,తయారీ రంగ అభివృద్ధికి పరిశ్రమలకు రుణ సౌకర్యం పెంపు మొదలైనవన్నీ దేశ ప్రజల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోయిన కోటయ్య యాదవ్ రాయికింది గోపాల్పార్థివదేహాలను పరామర్శించి ప్రగడా సంతాపాన్ని తెలియజేసిన నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జులై 25 (నిజం చెపుతాం)

దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఎర్రబోయిన కోటయ్య యాదవ్ (50) నిన్న రాత్రి తన రోజు వారి కార్యకలాపాలు నిర్వర్తించుకొని ఇంటికి వెళు ౦డగా గుంటూరు నుంచి వచ్చిన డీసీఎం అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కోటయ్య ను ఢీ కొట్టగా అక్కడిక్కడే మృతి చెందారు. అలాగే కొండ్రపోల్ గ్రామానికి చెందిన రాయికింది గోపాల్-51 సంవత్సరాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఇరువురు మృతదేహాలు స్థానిక ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిమిత్తం తీసుకురాగా మాజీ ఎమ్మెల్యే %డ% బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహాలను సందర్శించి ప్రగడా సంతపాన్ని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. వారి వెంట డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ లు బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, కాశయ్య, హనిమి రెడ్డి, రామావత్ వినోద, వీరబాబు, నాగేశ్వర రావు, గోపాల కృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరథ్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని..



జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

సంస్థాన్ నారాయణపురం జులై 25 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గురుకులాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు కె,జండగే ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు,సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్,డైనింగ్ హాల్,స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను పరిశీలించారు.అన్ని తరగతి గదులను చూశారు.8,9 వ తరగతుల విద్యార్థులతో పాఠాలను చదివించారు.వసతి గృహంలో నూతనంగా పూర్తి అయిన అదనపు గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం సర్వేల్ జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించి పిల్లలతో పాఠాలు చదివించారు.పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన తాగునీరు, టాయిలెట్ పనులను చూశారు. తదుపరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.గర్భిణీ స్త్రీ సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పౌష్టికాహారం పట్ల వారికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే 3,5 ఐదు సంవత్సరాల పిల్లలకు నూతన జాతీయ విద్యా విధానం అనుసరించి కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్య అందించాలని,పిల్లల ఆరోగ్యమైన ఎదుగుదలకు ప్రతినెలా ఎత్తు,బరువులను పర్యవేక్షిస్తూ సరైన ఆహారం పిల్లలకు అందించడంలో తల్లులకు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు.

కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ప్రమోద్ కుమార్,సర్వేర్ గురుకులం ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఏనుగు రవీందర్ రెడ్డి



చౌటుప్పల్,జులై25 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఊదరి ఎల్లమ్మ బుధవారం సాయంత్రం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి 4000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి పోషయ్య,బద్రి పోశయ్య,దాసరి లింగయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు ఊదరి రవి,దాసరి శేఖర్,దాసరి శివకుమార్,బద్రి ఉపేందర్,ఊదరి శివశంకర్,ఊదరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన ముఖేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన దబ్బటి శేఖర్



చౌటుప్పల్,జులై25 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం (ప్రస్తుతం ఎల్లంబావి )గ్రామానికి చెందిన కర్నాటి ముఖేష్ పకృతి సిద్ధ రంగులతో తయారుచేసిన చీరే జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ముఖేష్ నివాసానికి సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ వాసుకి రావడం గర్వకారణం అని భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని కోరారు.

# ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని జిల్లా మంత్రికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



చౌటుప్పల్,జులై25 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలం పంతంగి స్టేజి వద్ద జాతీయ రహదారి 65 పై నిత్యం పంతంగి గ్రామస్తులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల జరిగి ఇప్పటివరకు సుమారు 40 మంది చనిపోవడం జరిగిందని, మరియు ఎందరో వికలాంగులుగా మారారని ఈ ప్రమాదాల నివారణకు ప్లైఓవర్ బ్రిడ్జి ఒక్కటే శరణ్యమని రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పంతంగి వాస్తవ్యులు బాతరాజు శంకరయ్య ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా నిత్యం పంతంగి గ్రామస్తులు సుమారు 5000 మంది రోడ్డును దాటవలసి వస్తుందని, రోడ్డు దాటే క్రమంలో వాహనాల అధిక స్పీడు వలన నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాలపై జీఎంఆర్ గాని ఎన్ హెచ్ ఏ ఐ కానీ బాధితులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు.మంత్రిగారు మా గ్రామస్తులపై దయ తలచి మాకు జాతీయ రహదారిపై ప్లైఓవర్ బ్రిడ్జి మరియు సర్వీస్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందగిరి బిక్షమయ్య,వెంకటేష్, తుర్కపల్లి శంకరయ్య,బోయ రామచందర్,గుండెపురి నరేష్,పి.జగన్, ఎన్.నవీన్, వెంకటేష్, బోడ అందాలు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫతేపురం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ పంపిణీ కార్యక్రమం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ఆధ్వర్యంలో



నేరేడు చర్ల 25( నిజం చెపుతాం న్యూస్):

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పత్తేపురంలోని పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు బుక్స్ పెన్ను పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమం.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవే మార్గముగా పేద విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది ఇట్టి చదవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థిని విద్యార్థులు తెలుగు భాషలో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్చుకొని ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు నోట్ బుక్స్ లో రాసుకొని విజ్ఞానవంతులు కావాలని కోరనైనది ఇంగ్లీషు భాష కూడా చదవడం రాయడం విద్యార్థులకు టీచర్స్ నేర్పాలని కోరారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజస్విని అంగన్వాడీ టీచర్ సుమతి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ స్టాక్ రికార్డులను తనిఖీ చేసిన సూర్యాపేట జి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



నేరేడు చర్ల 25 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణంలోని ఫర్టిలైజర్స్ ఆఫ్ రికార్డులను స్టాక్ వివరాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి. నేరేడుచర్ల వ్యవసాయ అధికారి డా . షేక్ జావేద్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలంలోని జయలక్ష్మి ఫెర్టిలైజర్స్, అరవింద్ ఫర్టిలైజర్స్, శ్రీ అక్షయ ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయడం జరిగినది స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేసి ఫిజికల్ స్టాక్ ను కూడా వెరిఫై చేయడం జరిగింది, డీలర్లు అందరికీ కూడా స్టాక్ రిజిస్టర్స్ ని ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాల్సిందిగా, ధరల పట్టికను కూడా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచనలు ఇవ్వడం జరిగినది.

మండల డీలర్లు అందరు కూడా ఎరువులు మరియు పురుగుమందుల చట్టాలకు లోబడి మాత్రమే వ్యాపారాలని చేయాలని చెప్పడం జరిగినది. ఎరువుల స్టాక్ వివరాలను వెంటనే రికార్డులో పోస్టింగ్ చేసి వ్యవసాయ అధికారిని తెలపాలని తెలిపారు ఫర్టిలైజర్ షాప్ వారు ఎవరైనా నకిలీ మందులు అమ్మిన యురియా అధిక ధరకుఅమ్మిన వారు ఎవరైనా సరే ఎరువులు మరియు పురుగుమందుల చట్టాలనుఅతిక్రమించినట్టయితే చట్టపరంగా వారి మీద చర్య తీసుకోని లైసెన్సులు రద్దు చేయడంజరుగుతుందని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం కూడా తనిఖీ చేయడం జరిగినది రుణమాఫీ కి సంబంధించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు రైతుల అడిగిన సలహాలకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఎవరికైతే లక్ష లోపల రుణము ఉండి ప్రస్తుతానికి రుణమాఫీ కానీ వాళ్లని రాష్ట్ర ప్రభుత్వం నుంచి సూచనలు వచ్చిన వెంటనే వారి యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలపడం జరిగినది.. ఎవరికైతే రైతులు రుణమాఫీ కాలేదు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకొని వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించినట్లయితే వెరిఫై చేసి తగు కారణాలు మరియు స్టేటస్ చెప్పడం జరుగుతుందని రైతులకు తెలిపారు. అదేవిధంగా వానకాలానికి సంబంధించి కావాల్సిన ఎరువులు అని కూడా అందుబాటులో ఉన్నాయి అని రైతులకు తెలిపారు రైతు బీమా కు సంబంధించి18 నుంచి59సంవత్సరాలలోపు రైతులందరూ రైతు భీమా పథకాన్ని చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్స్ పోలా సతీష్ అక్షయ ఫెర్టిలైజర్ చంద్రశేఖర్ అకౌంటెంట్ సుభాను ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ శ్రీ అమ్మహాస్పటల్ ,శ్రీ సాయి శ్రీనివాస హాస్పటల్ ప్రభుత్వ వైద్యాధికాదులు సిజ్



నేరేడు చర్ల 25 /నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ ను ఈరోజు మండల వైద్యాధికారి నాగిని పర్యవేక్షించడం జరిగింది ల్యాబ్ సౌకర్యం లేకపోవడం డాక్టర్లు రాకపోవడం వలన సూర్యాపేట జిల్లాకలెక్టర్ వైద్య శాఖ అధికారులు %ణతీ%.కోటాచలం ఆదేశానుసారం స్థానిక హాస్పటల్స్ ను వైద్యాదికారి పి. నాగిని , సి హెచ్ ఓ .. శ్రీనివాస్ ,హెల్త్ అసిస్టెంట్ జీఎం. నర్సయ్య సందర్శించి , హాస్పటల్ రిజిస్ట్రేషన్ గురించి, ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్ ,డ్యూటీ డాక్టర్స్ గురించి అడిగి పర్యవేక్షణ చేయటం జరిగింది.అన్ని హాస్పటల్ నియమ నిబంధనలు పాటించి నడిపించాలని ,డాక్టర్స్ లేకుండా , ఫార్మసిస్ట్ %ఽ% ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా హాస్పటల్స్ నడిపిస్తూ, ఇన్ పేషంట్ లకు ట్రీట్ మెంట్ అందిస్తున్నందున ,అనుమతులు లేకుండా హాస్పటల్ ను శ్రీ అమ్మ ఆస్పటల్ సాయి శ్రీనివాస హాస్పిటల్ నడిపితే ముసివేయమనిసూర్యాపేట జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాను సారం ఈ ప్రవేట్ హాస్పిటల్స్ ను మండల వైద్యాధికారి నాగిని ఆధ్వర్యంలో సీజ్ చెయ్యడం జరిగింది.

## అక్షింతలు మాకు -బడ్జెట్ నిధులు మీకా!!?



కాంగ్రెస్ పార్టీ నాయకులు, %హా.ఖ% ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి భారీగా కోత

- వివక్ష పార్టీలు పాలించే రాష్ట్ర లపై మోడీ ప్రభుత్వం వివక్ష

అన్నం పెట్టిన వాళ్ళకి సున్నం పెట్టిన మోడీ

నాగార్జున సాగర్ జూలై 25 నిజం చెపుతాం న్యూస్:

మధ్యంతర బడ్జెట్ కి కొనసాగింపుగా ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడ కేటాయించలేదని %హా.ఖ% ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ హాలియా లోని తన నివాసం లో అన్నారు, ఈ సందర్భంగా బడ్జెట్ పై మాట్లాడుతూ 248 పేజీల ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ గారి ప్రసంగం లో తెలంగాణ రాష్ట్ర పేరును ఒక్కసారి కూడా ప్రస్తావించకపోవాడం ఒక్క పైస కూడా కేటాయించకాపోవాడం యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు జీర్ణంచుకోలేకపోతున్నారు అని అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం గత కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి రూ.1.29 లక్షల కోట్లు కేటాయించగా ఈసారి రూ.1.20 లక్షల కోట్లు కేటాయించి రూ.9 వేల కోట్ల మేర కోత విధించింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి కేవలం జీస్టీ ద్వారా రూ.4,178 కోట్ల చెల్లింపులు చేస్తుంది అని అయిన తెలంగాణ రాష్ట్రనికి ఒక్క పైస కూడ కేటాయించకుండా అన్యాయం చేసిందని మొబైల్ ఫోన్ల పై 15 శాతం పన్ను తగ్గించి రీచ్చార్జ్ పై భారీగా పెంచి ప్రజలని కమ్యూనికేషన్ సర్వీస్ ఉపయెగాన్ని ప్రియం చేసిందని దేశం లో సింహం భాగం పన్ను చెల్లింపుదారులు మధ్యతరగతి కుటుంబలే అని వారికి సంబంధించి విద్య, ఇన్సూరెన్సు లపై టాక్స్ డిడాక్షన్లు పెంచకపోవడం వారికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నం పెట్టిన వాళ్ళకి సున్నం పెట్టిన విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది %వీూ% లని తెలంగాణ ప్రజానీకం గెలిపిస్తే ఆ %వీూ% ల ద్వారా అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్టాన్ని బడ్జెట్ లో పక్కన పెట్టి తెలంగాణ ప్రజల మనోభావాలని దెబ్బతీయడం జరిగిందని దక్షిణాది రాష్ట్రాలలో అన్ని రాష్టలలో %××వీ% ఉందని తెలంగాణ రాష్టాన్నికి ఒక్క %××వీ% ఇవ్వమని తెలంగాణ రాష్ట్ర సియం రేవంత్ రెడ్డి గారు సంబందిత మంత్రివర్యులని ఎన్ని సార్లు కలిసి మోరపెట్టుకున్న చెవిటి వారి ముందు శం కం ఊదినట్టు అయిందని వాపోయారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసన గా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారు మరియు బండి సంజయ్ గారు రాజీనామా చేసి మన తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి బడ్జెట్ సవరించేలా తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించేలా పోరాడాలని యావత్ తెలంగాణ ప్రజనీకం తరుపున కోరుతున్నాం అని అనిల్ కుమార్ గారు అన్నారు.

# నిలిచిన 100పడకల ఆసుపత్రి పనులు పునరుద్దరించాలి



బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు తాడికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి జూలై 25 నిజం చెపుతాం

తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం లో గత కెసిఆర్ ప్రభుత్వం 100పడకల ఆసుపత్రి ని మంజూరి చేసింది. అప్పటి శాసన సభ్యులు కిశోర్ శంకుస్థాపన చేయగా నూతనంగా గెలిసిన ఎమ్మెల్యే మందుల సామెల్ పనులు ప్రారంభం చేశారు అట్టిపనులు పూర్తి కాకుండానే నెలరోజులు పైగా పనులు ఆపేయడం జరిగింది. అట్టి విషయాన్ని విచారించగా చేసిన పనులకు బిల్లు రానాందున పనులు నిలిపివేసినట్టు తెలిసింది అందువల్ల ఆపిన పనులను తిరిగి ప్రారంభిచాలని రానటువంటి బిల్లులను విడుదల చేయించే విధంగా ఎమ్మెల్యే చొరవ చేయాలని కోరుతూ ఈ ప్రాంత పేద ప్రజలకు సర్కారు వైద్యం అందేవిధంగా ప్రభుత్వం చెర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలి వైద్యాధికారి స్రవంతి

పెన్ పహాడ్ జూలై 25 నిజం చెపుతాం:



మండల ప్రజలు వర్షాకాలం కావడంతో పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో ప్రజలు శీతాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తతో ఉండాలని ఆమె మండల ప్రజలను కోరారు చెత్త నీరు నిలిస్తే వెంటనే పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలని పాత టైర్లలో గాబులలో ప్లాస్టిక్ వస్తువులలో నీరు నిలువ ఉండడం వలన తోక పురుగులు ఏర్పడి అవి కుట్టడం వలన డెంగ్యా మలేరియా మొదలగు జరాలు వస్తాయి గనుక అప్రమత్తంగా ఉండాలని ప్లాస్టిక్ వస్తువులలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆమె మండల ప్రజలను కోరినారు.

## దివ్య జ్యోతి జాగ్రతి సంస్థానం ఆధ్వర్యంలో గురుపూజ మహెూత్సవం..సర్వ శ్రీ ఆశుజోష్ మహారాజ్



కోదాడ, జూలై 25 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో దివ్య జ్యోతి జాగ్రతి సంస్థానం హైదరాబాద్ వారిచే గురు పూజ మహెూత్సవ కార్యక్రమం నిర్వాహకులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు వాణి, కొండ్రా వెంకటేశ్వర్లు వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి బ్రహ్మ జ్ఞా ప్రదాత అయిన దివ్య జ్యోతి జాగ్రతి సంస్థాపకులు అయిన దివ్య గురు సర్వ శ్రీ ఆశుజోష్ మహారాజ్ వారి చరణాలలో సామూక గురుభక్తిని నివేదించారు సద్గురు మహిమను కొనియాడుతూ సంస్థానం యొక్క కోఆర్డినేటర్ భావన నిగమ్ భారతి, విదుషి సాధ్వి, నిశాంక భారతి, వారు గురు మహిమలను ప్రవచనాల ద్వారా భక్తులకు తెలియజేశారు. అనంతరం భజన హారతి మహా ప్రసాదం భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రవి కిరణ్ భయ్యా, రామ శాస్త్రి భయ్యా, సైదులు భయ్యా తదితరులు సహాయ సహకారాలు అందించారు.

## తూటిలో తప్పిన ప్రమాదం



పెన్ పహాడ్ జూలై 25 నిజం చెప్పుతాం:

పెన్ పహాడ్ మండలంలోని ధూపహాడ్ గ్రామ శివారులో గరిడేపల్లి వైపు నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న కారు శ్రీరాంసాగర్ కాల్వ వద్ద టీఎస్11 ఈఎల్-0406 నెంబరు గల కారు గురువారం ఉదయం వర్షం వస్తుండగా కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన 11 కెవి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో స్తంభం రెండు ముక్కలు అయ్యి కారుపై పడినాది అదే సమయానికి విద్యుత్తు సప్లై లేకపోవడంతో కారులో ఉన్న నలుగురు సురక్షితంగా బయటపడినారు పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

## బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం అభినందనీయం



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి. సత్యనారాయణ

తుంగతుర్తి ప్రతినిధి జులై 25 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 2లక్షల 91 వేల 191 కోట్లు వివిధ రంగాలకు బడ్జెట్ రూపొందించడం జరిగింది దీనిలో ముఖ్యంగా తెలంగాణ రైతుల ప్రయోజనాల దుష్ట అత్యధికంగా వ్యవసాయ, అనుబంధ రంగానికి 72,659 కోట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రూపొందించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. మరోమారు బడ్జెట్లో విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలకు ప్రాధాన్యత ఇవ్వడం రానున్న రోజుల్లో అభివృద్ధికి నాంది పలుకుతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపణ జరిగిందని దీనితో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దొంగరి గోవర్ధన్, పెండం రామ్మూర్తి కటకం సూరయ్య కటకం వెంకటేశ్వర్లు జలంధర్ గౌడ్ బొంకురి రమేష్ బొంకూరి సుమన్ బొంకూరి నాగయ్య బొంకూర్ రంజిత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## గ్యాస్ వినియోగదారులు తమ హక్కులు వినియోగించుకోవాలి



సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము

వినుకొండ జూలై 25 (నిజం చెపుతాం) గ్యాస్ వినియోగదారుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేసిన పోరాటం ఫలితంగా పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్యాస్ కంపెనీలపై ఎంక్వయిరీ జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము తెలిపారు. గత 20 రోజులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్యాస్ వినియోగదారుల వద్ద గ్యాస్ కంపెనీ యాజమాన్యం ఈకేవైస్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అదేవిధంగా కొన్ని గ్యాస్ కంపెనీలు రీఫిలింగ్ చేసి గ్యాస్ వినియోగదారులను మోసం చేస్తున్నారని ప్రతి గ్యాస్ ఆటో వెంట కాటాను పెట్టి గ్యాస్ వినియోగదారులకు కాటా వేసి సిలిండర్ ఇచ్చే విధంగా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం గ్రీవెన్స్ లో ఇవ్వడం జరిగిందని స్పందించిన కలెక్టర్ జిల్లా డీఎస్ఓ కి ఎంక్వయిరీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. డి.ఎస్.ఓ ఆదేశాల మేరకు బుధవారం వినకొండ సివిల్ సప్లై అధికారులు సిపిఐ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేశారని తెలిపారు. అన్ని గ్యాస్ కంపెనీలు ఆటోల్లో కాటాలు పెట్టి వినియోగదారులకి సిలిండర్ ఇచ్చేటప్పుడు కాటా ఏసి ఇవ్వాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని అధికారులు కూడా స్పందించి ప్రతి గ్యాస్ డెలివరీ ఆటో లో కాటా పెట్టే విధంగా చూస్తామని వినియోగదారులకు ఇచ్చేటప్పుడు వారు అడిగితే వెంటనే కాటా వేసి సిలిండర్ ఇచ్చే విధంగా చూస్తామని రీఫిలింగ్ కి అవకాశం ఇవ్వమని అలా ఎవరైనా చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని డి ఎస్ ఓ గారు సిపిఐ నాయకులకు జిల్లా సివిల్ సప్లే అధికారి తెలియజేశారని అన్నారు. సిపిఐ పార్టీ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. సమస్యపై స్పందించిన డిఎస్ఓ కి వినియోగదారుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.వినియోగదారులు గమనించి మీ హక్కును మీరు ఉపయోగించుకోవాలని సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరి వెంకటేశులు, కొప్పరపు మల్లికార్జున, షేక్ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా కార్యక్రమం పై అవగాహన సదస్సు



వినుకొండ రూరల్ (నిజం చెపుతాం) మండలంలోని భారతా పురం గ్రామ పంచాయతీ నందు ఎం ఆర్ సి ప్రభాకర్ రావు అధ్యక్షతన స్టాప్ డయేరియా కార్యక్రమం పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచి తోట రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లాప్ మిత్రాలు ఎప్పటికప్పుడు కాలువల్లో చెత్త నిలువ కాకుండా చూడాలని, చెత్తను ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు కు తరలించాలని గ్రామాన్ని, వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై మురుగునీరు నిలవకుండా కాలువలోకి మర లించాలని తెలియజేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ పి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మరుగు దొడ్డి ని కచ్చితంగా ఉపయోగించాలని, మురుగు నీరు కాలువలలో నిల్వ కాకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులైన డెంగి, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్. బాషా, ఏఎన్ఎం. టి. రాజ్యలక్ష్మి, గురుప్రియ అంగన్వాడి, ఆశ వర్కర్, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు .

# బడి ఊడ్చే వారేరి!



పెన్ పహాడ్ జూలై 25 నిజం చెపుతాం:

మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలలో గల పాఠశాలల్లో స్కా వేంజర్లు లేక పాఠశాలలు అస్తవ్యస్తం గా అపరిశుభ్రంగా ఆవరణలు గదులు టాయిలెట్లు ఉన్నాయి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ స్కావెంజర్లు లేకపోవడంతో ఊడ్చేవారు కరువై అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి అమ్మ అదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది కోట్ల రూపాయలు కేటాయించింది పాఠశాలలన్నీ పునరు ప్రారంభమై నెలలు గడుస్తున్న పరిశుభ్రత గురించి ఆలోచించింది లేదు తరగతి గదుల శుభ్రత మొక్కలకు నీళు ప్రాంగణాల పరిశుభ్రత మరియు ముఖ్యంగా టాయిలెట్స్ క్లీనింగ్ పనులు స్కావెంజర్లు కు బదులు గత ప్రభుత్వం పంచాయితీలకు అప్పగించడంతో పనులు సరిగ్గా జరగడం లేదు ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం ప్రశ్నార్ధకంగా మారింది విద్యాసంస్థల్లో స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరణ పై ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఉపాధ్యాయ సంఘాల భేటీలో చెప్పినప్పటికీ ఇప్పటికీ హామీ నెరవేరలేదని స్కూల్లలో పరిశుభ్రత పరిస్థితి ఎలా ఉండనుందని ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు జిల్లాలో 950 ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నంత పాఠశాలలు ఉన్నాయి వీటిల్లో 65000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు అయితే ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనుల కోసం గతంలో స్కావెంజర్లు ఉండేవారు 40 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒకరిని 40 మంది పైగా విద్యార్థులు ఉండే ఇద్దరును నియమించారు వారికి నెలకు ?2, 500 వేతనం చెల్లించేవారు ఈ వేతనంతోనే సదరు కార్మికులు నిత్యం పాఠశాలల ప్రాంగణాలు గదులు టాయిలెట్లను శుభ్రం చేసేవారు అంతేగాక హై స్కూల్ లలో వందలాది మంది విద్యార్థులకు వీరి సేవలు ఎంతో కీలకంగా ఉండే కానీ రెండేళ్ల క్రితం అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్కావెంజర్ల వ్యవస్థను రద్దు చేసింది దీంతో జిల్లాల 1000 మందికి పైగా కార్మికులు ఉపాధిని కోల్పోయారు దీంతో పాఠశాలల్లో పరిశుభ్రత బాధ్యత హెచ్ఎంలు ఉపాధ్యాయులపై నే ట్టేసింది వారి నుంచి వ్యతిరేకత పెరగడంతో ఆ తరువాత పంచాయతీలకు అప్పగించింది ఇది వారికి అదనపు భారమే కావడం ఈ పనులకు అదనపు చెల్లింపులు లేకపోవడంతో కేవలం పాఠశాలల ప్రాంగణాలను శుభ్రం తప్పితే మరుగుదొడ్లను శుభ్రం చేయడం లేదు దీంతో బడుల్లో స్వచ్ఛత ప్రశ్నార్ధకంగా మారింది ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలి






- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్
- గరిడేపల్లి లో స్మితా సబర్వాల్ చిత్రపటానికి రక్తాభిషేకం చేసి దిష్టిబొమ్మను దగ్ధం

గరిడేపల్లి జూలై 25( నిజం చెపుతాం)

సివిల్స్ ఉద్యోగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా అంటూ దివ్యంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం రోజు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ లతో కలిసి వికలాంగులను అవమానపరిచిన సీనియర్ ఐఏఎస్ అధికారి తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ నెంబర్ స్మితా సబర్వాల్ చిత్రపటానికి కోడి రక్తంతో రక్తాభిషేకం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేసి రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో నిరసన తెలిపిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ సివిల్స్ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్ అవసరం లేదంటూ వికలాంగుల సమాజాన్ని అవహేళన చేసి మాట్లాడిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని 24 గంటల్లోగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఆమెపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజం ఆత్మగౌరవం దెబ్బతీసేలా ట్వీట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను సమర్థిస్తూ అది ఆమె వ్యక్తిగత అభిప్రాయమని దానికి ప్రభుత్వానికి సంబంధం లేదని విచక్షణారహితంగా మాట్లాడటం దురదృష్టకరమని జ్యుడీషియల్ వ్యవస్థను పార్లమెంటరీ వ్యవస్థను తప్పుబట్టేలా మాట్లాడిన ఆమెపై చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాకపోవడంతోనే ఆమె వ్యాఖ్యల వెనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర కూడా ఉన్నట్లు తాము భావిస్తున్నామని తెలిపిన ఆయన సంఘం నేతలతో కలిసి గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో స్మిత సబర్వాల్ పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ ని కలిసి ఫిర్యాదు చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికీ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్ సిపిఎం నాయకులు యాకూబు మద్దతు ప్రకటించారు. సంఘం జిల్లా మండల నాయకులు అశోక్, ఎల్లయ్య, నల్గొండ నరసింహ, మోహిత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి బ్రిడ్జి వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఎస్పి

పోలీస్ స్టేషన్ ల పరిశీలనలో భాగంగా ఈరోజు హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో గల హుజూర్నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేర్డుచర్ల %ూా% లను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు పరిశీలించారు. ఎస్పి గారి వెంట %ఞూా% శ్రీధర్ రెడ్డి, %జ×% చరమంద రాజు, సంభందిత %ూ×% లు ఉన్నారు.

- మట్టపల్లి బ్రిడ్జి వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఎస్పి.
- సరిహద్దు వెంట ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి గారు ఆదేశించారు.

నెరేడుచెర్ల జులై25 నిజం చెపుతాం న్యూస్:

పోలీస్ స్టేషన్ల నందు పరిసరాలు పరిశీలించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రవృత్తి తెలుపు మ్యాపులు, మండల భౌగోళిక స్థితిగతులు, సరిహద్దు పరిస్థితులు, హిస్టరీ షీట్స్ గురించి అయా పోలీస్ స్టేషన్ అధికారులను అడిగారు. స్టేషన్ నందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బందిని సమర్ధవంతంగా ఉపయోగించాలని అన్నారు. డయల్ 100 పిర్యాదులపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. హుజూర్నగర్ సర్కిల్ కు ఆంధ్రా సరిహద్దు ప్రాంతం, కృష్ణా బేసిన్ ఎక్కువగా ఉన్నది ఎల్లప్పుడూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మఠంపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని అక్రమ రవాణా అడ్డుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలి, నేరాల నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో సమాచారం ఒకరికొకరు చేరవేసుకుని టీమ్ వర్క్ చేయాలని కోరారు. డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలి ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు కల్పించి, వారితో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పాత నేరస్తులపై, గంజాయి సంభందిత కేసుల్లో ఉన్న నరస్తులపై, నిందితులపై నిఘా ఉంచాలి అన్నారు. గంజాయి మూలాలు లేకుండా నివారించడం కోసం కృషి చేయాలని సూచించారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జేఎన్ టి యూ లో మెరిసిన మరో బ్రిలియంట్ ఆణిముత్యం



భద్రాచలం జూలై 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక సారపాక లో గల బ్రిలియంట్ జూనియర్ కళాశాల నందు నిమ్మల బిందు నిమ్మల సత్యనారాయణ ఎంపీసీ విభాగంలో ఇంటర్మీడియట్ ఎంసెట్ పూర్తి చేసుకొని ఇటీవల కాలంలో ఎంసెట్ విడుదల చేసిన ఇంజనీరింగ్ సీట్ల అలర్ట్మెంట్ లో ఇంజనీరింగ్ విద్యలో అత్యంత ప్రఖ్యాతిగాంచిన యునివర్సిటీ జే ఎన్ టి యు హైదరాబాదులో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించి అందరిని అబ్బుర పరిచింది .ఈ సందర్భం గా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి ఎన్ ఆర్ జేఎన్టీయూ లో సీటు సాధించిన నిమ్మల బిందు ను అభినందించారు .ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి మారుమూల ప్రాంతం అయిన ఏజన్సీ ప్రాంతంలో మాకే తెలియని ఎన్నో కాంపిటేషన్ పరీక్షలకు విద్యార్థులను తయారు చేస్తూ మా పిల్లలను జే ఎన్ టీ,యూ,నవోదయ ,సైనిక్,ఏకలవ్య వంటి ప్రముఖ విద్యాసంస్థలకు పంపిస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థ ల ఛైర్మన్ బిఎన్ ఆర్ ప్రముఖులు, తల్లి దండ్రులు ఎంతగానో ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు నాలుగు బంగారు పతకాలు



భద్రాచలం జులై 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈనెల 21 నుండి 25 వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహన్రావు అనే 72 సంవత్సరాల క్రీడాకారుడు 4 బంగారు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బెంచ్ ప్రెస్ పోటీలలో 105 కేజీల విభాగంలో 80 కేజీల బరువెత్తి బంగారుపతకంసాధించారు.,స్క్వాట్స్ 105 కేజీల విభాగంలో 100 కేజీ ల బరువెత్తి బంగారు పతకం సాధించారు. డెడ్ లిఫ్ట్ 105 కేజీలవిభాగంలో 130 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ అంటే( బెంచ్ ప్రెస్ స్క్వాట్, డెడ్ లిఫ్ట్ ) ఈ మూడు కలిపితే పవర్ లిఫ్టింగ్ దీనిలో కూడా టోటల్ గా 310 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించడం జరిగింది. గతంలో కూడా గాలి రామ్మోహన్రావు ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో బంగారు పథకాలు సాధించడంజరిగింది.అంతేకాకుండా పోయిన సంవత్సరం విజయనగరం రాజాంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో నేషనల్ రికార్డును తిరగ రాయడం జరిగింది. అప్పుడు ఆయన 70 కేజీలు చేసి రికార్డు తిరగరాయగా మళ్లీ ఆయన 70 కేజీల రికార్డును ఇప్పుడు 80 కేజీలు చేసి మళ్లీ కొత్త రికార్డును తిరగరాశారు. ఈ సందర్భంగా గాలి రామ్మోహన్ రావు మాట్లాడుతూఈ విజయం భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఇచ్చిన కటోర శిక్షణ వలనే సాధ్యమైందని తెలిపారు. గెలుపొందిన గాలి రామ్మోహన్రావును పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ , పట్టణంలోని క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజి , పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించడం జరిగింది.

## చట్టాలపై అవగాహన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ) తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా మరియు అనుమకొండ జిల్లాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు వరంగల్ జిల్లాలో కోర్టు జడ్జి గారిని మరియు లాయర్ మరియు హాస్పిటల్లో డాక్టర్లను మున్సిపాలిటీలో మేనేజర్స్ కాలేజీలు మరియు స్కూలు టీచర్స్ ను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప మరియు వరంగల్ అనుమకొండ జనరల్ సెక్రెటరీ మాలతి ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు

## పర్యావరణాన్ని కాపాడేందుకు.. మొక్కలు ఎంతో తోడ్పడతాయి



**- సిఆర్పిఎఫ్ కమాండెంట్.. రితీష్ కుమార్ఠాగూర్**

చర్ల జులై 25 (నిజం న్యూస్) పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు ఎంతో తోడ్పడతాయని అన్నారు సిఆర్పిఎఫ్. సి. 141 బెటాలియన్ కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ నేతృత్వంలో సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్.కెజె సబాస్టిన్ తాహసిల్దార్ కార్యాలయంలో మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు ఎంతో తోడ్పడతాయని. మొక్కలు పెరిగి పెద్ద పెద్ద వృక్షాలుగా మారి ప్రజలకు నీడను కార్బన్ డయాక్సైడ్ ను అందిస్తాయని అన్నారు ప్రతి ఒక్కరు మొక్కను నాటడమే కాకుండా దానిని పెంచాలని సూచించారు తహసిల్దార్ కార్యాలయం సుమారు ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు

## జీవకోటి మనుగడ కోసం హరిత వికాసం





**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జులై 25 (నిజం చెపుతాం) వృక్షారోపన్ అభియాన్-2024 ను మినిస్ట్రీ ఆఫ్ కోల్ మరియు మినిస్టర్ జి.కిషన్ రెడ్డి కోల్ %ు% మైన్స్ బీ.సీ.సీ.ఎల్ ధన్బాద్ ఝార?ండ్ లో ప్రారంభించడం జరిగింది. వారి ఆదేశంతో సింగరేణి అన్ని ఏరియాలలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన ఆదేశంతో సింగరేణి చైర్మెన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సూచన మేరకు సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ఎంఎన్జిఓసిత పరిసర ప్రాంతాలలో గురువారం నాడు వృక్షారోపన్ అభియాన్ (వి ఏ %-% 2024) కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సింగరేణి మరియు కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... సకల జీవకోటి గతం, ప్రస్తుతం, భవిష్యత్తు హరిత వికాసంతో ముడిపడి ఉంది. చెట్లు ఎన్నో రకాలుగా మేలు చేసే మంచి నేస్తాలు. అవి అందించే అనేక రకాల సేవల్లో వాయు కాలుష్య నివారణ విరివిగా వర్షపాతన్ని పెంచడం అతి ముఖ్యమైనవి. మనం పీల్చే గాలి కాలుష్యమైన కొద్ది మనం అనేక రకాల రుగ్మతల బారిన పడుతాము. అట్టి ప్రమాదము నుండి చెట్టు కాలుష్యభరిత వాయువును తాను పీల్చుకొని స్వచ్ఛమైన ప్రాణవాయువును మనకు అందిస్తుంది. ఇప్పటికే అధిక జనాభాతో భారీ ఎత్తున పట్టణీకరణ, పారిశ్రామికరణతో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయి దేశ జనాభా అనేక రకాల వ్యాధులతో నానా అవస్తలు పడుతున్నారు. కాబట్టి కాలుష్యాన్ని హరించి స్వచ్ఛమైన ప్రాణ వాయువును పొందాలన్నా, విరివిగా వర్షాలు కురిసి త్రాగు నీటి, సాగు నీటి సమస్యలు తీరాలన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా విరివిగా మొక్కలు నాటి చెట్లను పెంచాలి. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యత నిర్వాహణలో ఎప్పుడు ముందుంతుంది కాబట్టి ఆయా సందర్భాలను పట్టి అన్నీ ఏరియాలలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంతో పాటు హరిత వికాసం యొక్క ఆవశ్యకత పట్ల సింగరేణియుల్లో, పరిసర గ్రామాల ప్రజలలో అనేక అవగాహన కార్యక్రమాలు చేబట్టడం జరుగుతుంది.

ఇక ముందు కూడా సమాజ హితం కోరి సింగరేణియులకు మరియు స్థానికులకు మరియు పరిసర గ్రామాల ప్రజలకు విరివిగా ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తూ వారిలో అవగాహన పెంచే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాము. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఏరియాలో మొత్తంగా 20,000 మొక్కలు నాటాలని అలాగే 5,000 మొక్కలు పంచాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ నిరంతర ప్రక్రియలో భాగంగా నేడు మణుగూరు ఏరియా ఉపరితల గని ప్రాంతంలోని ఖాళీ ప్రదేశ%శీ% ఒకే రోజులో ఎంతో ఉత్సాహ భరిత వాతావరణంలో దాదాపు 1000 మొక్కలు నాటడం జరిగింది మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యులైన మణుగూరు ఎంఆర్ఓ రాఘవేంద్ర రెడ్డి ఎండిఓ శ్రీనివాస్ రావు కి, సింగరేణియులకు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల నాయకులకు మరియు కేఎల్పి మహాలక్ష్మి యాజమాన్యానికి మరియు కాంట్రాక్ట్ కార్మికులకు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు ఇతర ఉన్నత అధికారుల చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు సపోటా, అంజీర, మామిడి, తదితర ఫ్రూట్ బెరింగ్ మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ ఏజిఎం(సివిల్) వెంకటేశ్వర్లు ప్రాజెక్ట్ అధికారి కేపియూజి వీరభద్ర రావు ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్జిఓసిడ శ్రీనివాస చారి డిజిఎం(ఐఈడ్డి) కే వెంకట్ రావు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం( పర్చేస్) శ్రీనివాస మూర్తి మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరి రావు డిజిఎం(ఫైనాన్స్) అనురాధా ఏఐటియూసి యూనియన్ నాయకులు సాయి ప్రకాష్ ఐఎన్టియూసి నాయకులు వి. కృష్ణం రాజు సిఎంఓఏఐ అధ్యక్షుడు కే కృష్ణ మూర్తి మేనేజర్ మణుగూరు ఓసిర రాజేశ్వర రావు సేఫ్టీ అధికారి భాస్కర్ రావు డివైపిఎం పిబి అవినాష్ పర్యావరణ అధికారి జే శ్రీనివాస రావు, ఈ ఈ (సివిల్) ప్రవీణ్, ఐటి మేనేజర్ సాయిల సురేశ్ ఇతర అధికారులు, ఫారెస్ట్ అధికారి కల్యాణ సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్,మినరల్ వాటర్ సెట్ వితరణ

**- ప్రభుత్వ స్కూళ్ల కు దాతల సహకారం ఉండాలి :కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్**

**- డబుల్ గ్యాస్ స్టవ్, సిలిండర్,మినీ మినరల్ వాటర్ సెట్ అందజేత**



టేకులపల్లి, జులై 25 (నిజం చెబుతాం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ అన్నారు. ఈరోజు బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడానికి చెందిన ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా డబుల్ గ్యాస్ స్టవ్, సిలిండర్, మినీ మినరల్ వాటర్ సెట్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు వచ్చి తమ తోడ్పాటు అందించాలని కోరారు. బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడెం కు చెందిన వ్యాపారి ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా దాతృత్వాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమన్నారు.ప్రతీ వ్యాపారి ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు.హెచ్ఎం, ఎం. జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల స్థలదాత దోర్నాల మోహన్ రావు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు భవాని, వివేకానంద యూత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లగడపాటి రమేష్, కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వాసవి క్లబ్ రాష్ట్ర ప్రతినిధి పల్లపోతు సాయి బాబా, అనిల్,వ్యాపారవేత్త కోడూరి రమేష్, ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఎస్. జీ. ఎఫ్.భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, జర్నలిస్ట్ బుర్రా శ్రీనివాసరావు, వివేకానంద యూత్ సభ్యులు వీరాచారి,ప్రవీణ్,నరేష్, టీచర్ పద్మ, ఐఆర్పీ టీచర్ నీరజ, సీఆర్పీ అబ్బయ్య,అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వాలంటీర్ శారద,వివో రోజా,విద్యార్థుల తల్లిదండ్రులు నవగన్య, నవ్యశ్రీ,, సారిక,నారందాసు సతీష్, ఎండీమ్ వర్కర్ బంద సరోజ, మేకల పార్వతిదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థి భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన - మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్



భద్రాచలం జూలై 25 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం (టౌన్) పట్టణంలోని గొల్ల బజార్ వీధిలో ఉంటున్న ముదిగొండ జస్వంత్ టీజీఈఏపిసిఈటి 2024 ఇంజనీరింగ్ లో మహబూబాబాద్ జిల్లా,మహబూబాబాద్ లోనీ జేఎన్టీయూ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సిఎస్ సి లో సీటు వచ్చింది. జస్వంత్ కి ఇంజనీరింగ్ చదవాలని కల ఉన్నప్పటికీ,తండ్రి అనారోగ్యంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. కుటుంబ పోషణ సైతం కష్టంగా మారింది. దీంతో జస్వంత్ ఇంజనీరింగ్ చదవాలని కల కష్టంగా మారిందినిరుపేద విద్యార్థి భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన మదర్ తెరిసా ట్రస్ట్.చదువుకోవాలని ఆశ ఉన్న ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జస్వంత్ పరిస్థితి మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి మదర్ థెరిస్సా ట్రస్ట్ సభ్యులు మరియు దాతల సహకారంతో ఇంజనీరింగ్ చదువు కోసం 17000/- రూపాయలు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్ చేతుల మీదుగా పేద విద్యార్థికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధుప్రసాద్.మాట్లాడుతూచదువుకు పేదరికం అడ్డు కాదని ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్నది సాధించవచ్చు అని తెలిపారు. అలాగే నిరుపేద విద్యార్థి కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. ఏజెన్సీలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూపేద విద్యార్థి ముదిగొండ జశ్వంత్ కు భవిష్యత్తులో కూడా చదువు కోసం ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి, ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. అదేవిధంగా అడగగానే స్పందించి, సహాయం అందించిన భద్రాచలం సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు వై .శివ శంకర్ నాయుడు, అప్సరా లాడ్జ్ నిర్వాహకులు చందు, భద్రాద్రి కొత్తగూడెం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుచారుగుల్ల.శ్రీనివాస్, చర్ల రోడ్డు ఎస్బిఐ ఉద్యోగి మల్లారెడ్డి ట్రస్టు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి, చోళ ఇన్స్యూరెన్స్ మేనేజర్ వి.బాలరాజు ,జిలకర. నాగరాజు, కోమటిరెడ్డి చైతన్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు - పోలీసులకు మధ్య కాల్పులు... కాల్పుల్లో దళ సభ్యుడు ఆశోక్ మృతి

**- ఏజెన్సీ గ్రామాల్లో భయాందోళన అప్రమత్తమైన సరిహద్దు మండలాల పోలీసులు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 25,(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరంగల్ జిల్లా సరిహద్దు జిల్లాలోని మావోయిస్టులకు పోలీసులకు కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ కాల్పుల ఘటనలో దళ సభ్యుడు ఆశోక్ అనే మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు. కొన్ని సంవత్సరాల తర్వాత, గుండాల అడవుల్లో తుపాకులు మోత మోగడంతో ఏజెన్సీ గ్రామాల, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ కాల్పుల ఘటనలో మావోయిస్టులు ఎంతమంది ఉన్నారని, పోలీసులు సెర్చింగ్ చేస్తున్నారు. గుండాల మండలం దామరతోగు గ్రామంలో ఈ కాల్పులు జరగడంతో, పినపాక, గుండాల, మణుగూరు, పోలీసులతో పాటు, ములుగు జిల్లాలోని మంగపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎంతమంది మావోయిస్టులు ఈ కాల్పుల్లో పాల్గొన్నారనేది పోలీసులు అంచనా వేస్తున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో మావోయిస్టులు ఎంతమంది ఉన్నారని, అడవులను జల్లెడ పడుతున్నారు. మావోయిస్టులు-కూంబింగ్ పోలీసులకు మధ్య భీకరంగా కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈత వాగు పై ఐ లెవెల్ వంతెన నిర్మించాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.. సబ్ డివిజన్ కార్యదర్శి.. ముసలి సతీష్...**



చర్ల జూలై 25 (నిజం న్యూస్ )లింగాపురం ఈత వాగుపై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్మగూడెం మండల సబ్ డివిజన్ కార్యదర్శి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం భద్రాచలం ఆర్డీవో దామోదర్ వి న తి ప త్రా న్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... చర్ల మండలం లింగాపురం పంచాయతీలో ఉన్న ఈత వాగు పై ఐలెవల్ వంతెన నిర్మించాలని కోరారు. ప్రతి ఏటా వరదల కారణాలుగా లో లెవెల్ సప్త మునిగిపోయి నాలుగు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని అత్యవసర పనులపై నాలుగు కిలోమీటర్లు. సికత్తిగూడెం మీది గుండా తిరిగి రావలసి వస్తుందని వర్షాకాలంలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని. ఈత వాగు పై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని వృద్ధులు గర్భిణులు ప్రభుత్వ వైద్యశాలకు చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని జరగరానిది జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని ఐ లెవెల్ వంతెన నిర్మించాలని ముంపు కారణంగా ఏడు పంచాయతీల ప్రజల రాకపోకలు నిలిచిపోతున్నాయని . చిన్న వర్షం పడ్డ ఈతవాగు లో లెవెల్ వంతెన పైకి వరద నీరు రావడంతో విద్యార్థులు పాఠశాలలకు పోటానికి వ్యవసాయ పనులకు ఆటకం కలుగుతుందని తెలిపారు స్పందించిన ఆయన ఈత వాగుపై హై లెవెల్ వంతెన నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని అన్నారు కార్యక్రమంలో పి వై ఎల్ నాయకుడు కారం సురేష్ శ్యాంసుందర్ సాంబ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ముంపు గ్రామాల్లో పర్యటించిన.. ఆర్డీవో దామోదర్ రావు



చర్ల జూలై 25 (నిజం న్యూస్ ) మండలంలో గోదావరి వరదలకు ముందస్తుగా ముంపుకుగురి అయ్యే గ్రామాలు దండుపేట. కొత్తపల్లి గ్రామాలలో బద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు గురువారం పర్యటించారు అక్కడి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు వరద ఉధృత ను బట్టి అధికారులకు సహకరించాలని కోరారు అనంతరం వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను సందర్శించారు పునరావాస కేంద్రాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ను ఆదేశించారు ఆయన వెంట ఆర్ఐ వెంకటేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

## ఎనిమిది మంది ఎంపీలున్నా తెలంగాణకు గుండు సున్నా

**- రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ఫలాలు.. ఏపీకేనా.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చోటేది ?**

**- ఐదేళ్లు తమ కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం టీపీసీసీ మెంబర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ బుధవారం బిజెపి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి శఠగోపం పెట్టింది. కేంద్ర బడ్జెట్ లో ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు కూడా ప్రస్తావించలేదు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణ పేరే లేదు. మోదీ 3.0 ప్రభుత్వాన్ని నిలబెట్టిన జేడీయూ, టీడీపీ పాలిత రాష్ట్రాలైన బిహార్, ఏపీకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు.తెలంగాణలను పట్టించుకోలేదు తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మంది బిజెపి ఎంపీలను గెలిపించినా కూడా కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై దయ చూపలేదని, పదేళ్లుగా వివక్షను చూపుతూనే ఉందన్నారు

## రక్షణ పరంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ..

**– విధులు నిర్వహించాలి**



రామగుండం జూలై 25, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం కార్పొరేషన్ లోని,రక్షణపరంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని అన్ రామగుండం నగర మేయర్ బంగి అనిల్ సూచించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో.. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలసి పారిశుద్ధ్య కార్మికులకు పాద రక్షలు , సబ్బులు , కొబ్బరి నూనె , బెల్లం పంపిణీ, కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెగ్యులర్ కార్మికులతో పాటు, పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్స్ కార్మికుల%శీ%దరికీ కూడా రక్షణ పరికరాలతో పాటుగా పాద రక్షలు , సబ్బులు, కొబ్బరి నూనె , బెల్లం తదితర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ,నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ , తదితరులు పాల్గొన్నారు. 2. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులు నిర్వహణలో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు మల్కాపూర్ లో ని ఎఫ్ ఎస్ టి పి సందర్శించారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ , కమిషనర్ శ్రీ కాంత్ , ఎస్ ఇ చిన్నా రావు , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఉన్నారు.

## రామగుండం ఏరియా- 1 లో స్పెషల్ క్వార్టర్స్ కౌన్సిలింగ్



రామగుండం జూలై 25, నిజం న్యాస్ . గోదావరిఖని రామగుండం ఏరియా- వన్ లోని, శివాజీ నగర్, హనుమాన్ నగర్, గాంధీనగర్లలో.. నివాసముంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు క్వార్టర్స్ అలాట్మెంట్ కొరకు, కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ రోడ్డు వెడల్పు కింద పోతున్న పలు క్వార్టర్లకు స్పెషల్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో సెక్టర్-1 క్వార్టర్స్ నివాసులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా.. హౌస్ అలాట్మెంట్ కమిటీ అధికారుల సమక్షంలో, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌస్ అలాట్మెంట్ కమిటీ ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్, పర్సనల్ ఏ జీవో ఎం లక్ష్మీనారాయణ ,ఎస్టేట్ అధికారి సాంబశివరావు, సీనియర్ పిఓ హనుమంతరావు, ఇన్స్పెక్టర్ ఉమేష్, మదన్ ,క్వాటర్ సెక్షన్ సిబ్బంది ,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రామగుండం జూలై 25,నిజం న్యూస్.పెద్దపల్లిజిల్లా:రామగుండం పట్టణంలోని,కుందనపల్లి ఐఓసీ పెట్రోల్ బంక్ వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో.. తక్కల్లపల్లి గ్రామానికి చెందిన దాడి శివకుమార్ 18 మృతి. బైకుపై వస్తున్న వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో మృతి చెందాడు. అంతర్గం ఎస్ఐ వెంకట్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ జీ-వన్ సింగరేణి సేవా సమితి ద్వారా.. నిర్వహించిన 18 వృత్తి శిక్షణా తరగతులకు 26- 7- 2024 పరీక్షలు



రామగుండం జూలై 25, నిజం న్యూస్.సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా- వన్ ఆధ్వర్యంలో.. 2023- 2024 సంవత్సరంలో నిర్వహించిన టైలరింగ్, ఫ్యాషన్ ,డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర 18 వృత్తి శిక్షణ తరగతులకు 496 మందికి ,తేదీ: 26-7-2024 రోజున జీఎం ఆఫీస్ దగ్గర కమ్యూనిటీ హాల్ నందు ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయ హైదరాబాదు వారిచే, ఉదయం 10 గంటలకు పరీక్షలు నిర్వహించబడును. విటల్ నగర్, సీతానగర్, శారద నగర్, పవరోజ్ కాలనీ, మరియు దుబ్బపల్లి, చందనాపూర్ సింగిరెడ్డిపల్లి గ్రామాలకు, వర్షాభావ పరిస్థితుల వలన ప్రత్యేకించి మూడు బస్సులను ఏర్పాటు చేయడమైనది. అందరూ ఉదయం 9 గంటలకు బయలుదేరి రాగలరు. అభ్యర్థులు పరీక్ష కోరకు ఎగ్జామ్ ప్యాడు ,పెన్ను, పెన్సిల్, రబ్బరు, మీరు తయారు చేసిన రికార్డులు, కుట్టిన మెటీరియల్ తీసుకొని రాగలరు.

## బయ్యారం తహశీల్దార్ బదిలీ



బయ్యారం :జులై.25.(నిజం చెవ్పుతాం)బయ్యారం మండలంలోని మండల రెవెన్యూ అధికారి తాహశీల్దార్ సయ్యద్ సాదియా సుల్తానా బదిలీపై ఖమ్మం వెళ్ళినట్లు డిటి రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఈనాటి ల 22 న బయ్యారం తహశీల్దార్ బదిలీపై ఖమ్మం జిల్లాకు ఉత్తర్వులు అందుకున్నట్లు సమాచారం. ఈమె సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం జిల్లా నుండి బదిలీ పై ఇక్కడకు వచ్చారు వారి స్థానంలో ఎవరు వస్తారో తెలియదని తెలిపారు. దీనితో గురువారం మండల రెవిన్యూ కార్యలయంలో తహశీల్దార్ కుర్చీ ఖాళీగా దర్శనమిస్తుంది.

## పురుషాధిక్య ఆధిపత్య భావజాలాన్ని వ్యతిరేకిద్దాం!







**- స్త్రీ పురుష సమానత్వం కై పోరాడుదాం!!**

**- పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగా.**

బయ్యారం :జులై.25.(నిజం చెపుతాం)ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) మహబూబాబాద్ జిల్లా ఏడవ మహాసభలు బయ్యారం మండల కేంద్రంలో బొమ్మనబోయిన అనసూర్య నగర్ లో నిర్వహించడం జరిగింది. సభకు ముందు పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు తిరుపతక్క జండా ఆవిష్కరించారు. అనంతరం సామ రజిత బొల్లం సోమక్క ఆలకుంట్ల దర్గక్క మంద పద్మ అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా (పివోడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమంగా పాల్గొని మాట్లాడుతూ... అర్ధరాత్రి ఆడవాళ్లు స్వేచ్ఛగా నడిరోడ్డు మీద నడిచినప్పుడు మాత్రమే స్వాతంత్రం వచ్చినట్లు అని గతంలో పాలకులన్నారు. కానీ నేడు పట్టపగలు కూడా మహిళలు నడిరోడ్డు మీద స్వేచ్ఛగా తిరిగేటువంటి పరిస్థితి లేదు మహిళలే కాదు పసిపిల్లలు కూడా స్వేచ్ఛగా తిరగలేనటువంటి స్థితి నేడు మనదేశంలో కొనసాగుతుందంటే ఈ దేశంలో మహిళలకు ఎలాంటి రక్షణ ఉందో అర్థమవుతుంది. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకువచ్చామని చెబుతున్న పాలకులు అవే చట్టాలకు తూట్లు పోడుస్తూ అత్యాచారాలు చేసినటువంటి వాళ్లను జైలుల నుండి విడుదల చేసి ఘనంగా వారిని సన్మానించుకుంటూ ఊరేగిస్తున్న స్థితి మనదేశంలో కొనసాగుతుంది. మణిపూర్లో మహిళలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగిస్తుంటే అత్యాచారాలు చేసి క్రూరంగా చంపి వేస్తుంటే చూస్తూ మౌనం వహిస్తున్న పాలకులు మన దేశ పరిపాలకులు కావడం మన యొక్క దుర్మార్గమని ఆమె అన్నారు. మరోవైపు ప్రజల యొక్క సంపాదన మొత్తం బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతూ పేద ప్రజలను మరింత పేదలుగా తయారు చేస్తున్న స్థితి నేడు దేశంలో కొనసాగుతున్నది. నూటికి 60 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తా ఉంటే అట్లాంటి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మహిళలు అన్ని రకాల ఆట వస్తువులుగా శుత్రీకరిస్తున్నటువంటి ఈ పాలకవర్గాలకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం నిర్వహించిన సమ్మక్క సారక్క ఝాన్సీ లక్ష్మీబాయి చింత లక్ష్మి సుశేన రంగవల్లి లాంటి వీరుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మన హక్కుల కోసం హక్కుల రక్షణ కోసం మన మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా దౌర్జన్యాలను తిప్పికొడుతూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అప్పుడు మాత్రమే మన హక్కులు కాపాడుకోగలుగుతామని ఆమె అన్నారు. (పివోడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు తిరుపతిక్క మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వంకై మహిళలు నేడు కొట్లాడాల్సిన అవసరం మరింత పెరిగిందని మహిళలపై బ్రాహ్మణీయ సంస్కృతి పెరిగిపోతుందని వారిని వంటింట కుందేలుగా మార్చి వేస్తున్నారని, ప్రశ్నించడాన్ని స్వేచ్ఛగా ఎలిగేత్తి పోరాడడాన్ని బరితెగింపుగా ప్రచారం చేస్తున్నారని, ప్రశ్నించే వారిని నిర్బంధిస్తున్నారని జైల్లో బంధిస్తున్నారని అన్నారు ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ సభలలో పిఓడబ్ల్యూ నాయకులు ఎండి కవిత, సారా కవిత, నీలం రజిత, ఊడుగుల కనకమ్మ, కత్తుల ఉపేంద్ర చింతా లక్ష్మి, గుగూలోతు లక్ష్మి బోళ్ళ సుజాత టేకుమట్ల నీరజ, తోకల సుగుణ, సెగ్గం సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు మెయిన్ రోడ్డు సెంటర్ నుండి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది.

## విద్యార్థులు పోరాటాలలో ముందు నడవాలి

**- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి బీ రెడ్డి సాంబశివ.**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా ,వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం.**



కురవి,నిజంచెపుతాం,జూలై, 25:విద్యార్థులు చదువుతోపాటు పోరాటాలలో ముందుండాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి బి రెడ్డి సాంబశివ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొరివి మండలంలో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పైన కొట్లాడే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు అలాంటి సంగం నీడలో విద్యార్థులు విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన కానీ విద్యార్థులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవడం లేదు అన్నారు గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే ఎస్ఎఫ్ఐ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు ఈ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్,జిల్లా కన్వీనర్ పట్ల మధు కర్నూలు కమిటీ సభ్యులు సూర్య జ్యోతిబసు, సింహాద్రి,రాజేష్,రాకేష్,మహేష్,నవీన్ మరియు వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలి

**- తెలంగాణముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతి పత్రం.**



ఏటూరునాగారం జూలై 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం తహసిల్దార్ కార్యాలయాలలో వినతిపత్రాలను సమర్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు. ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు ఏటూరు నాగారం తాసిల్దార్ కార్యాలయాల్లో ముదిరాజ్ మహాసభ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ములుగు నియోజక వర్గ ముదిరాజ్ మహాసభ ఇంఛార్జి చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ డీ నుండి ఏలోకి మార్చి హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ముదిరాజ్ కులస్తులలో చాలామంది ఆర్థిక స్థితిగతులు బాగా లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ముదిరాజులను గుర్తించి బీసీ డీ నుండి ఏలోకి మార్చి రాజకీయ ఆర్థిక ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహసభ మండల నాయకులు, మత్స్య సొసైటి ఉపాధ్యక్షులు చింతకింది రాజు,ముదిరాజ్ మహాసభ మండల నాయకులు మత్స్య సొసైటి డైరెక్టర్ నకిరబోయిన రమేశ్ , చిటమట రమేశ్, గీకురు లింగయ్య, చిటమట మహేందర్, బొగ్గుల నర్సయ్య, బొగ్గుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి అన్యాయం

**- కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి**



తొర్రూరు జూలై 25(నిజం న్యూస్)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని కిసాన్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ బిజెపి నాయకులు బడ్జెట్ పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. మొదటినుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు.వ్యవసాయరంగానికి,విద్యారంగానికి,పరిశ్రమలకం,ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంపై అన్ని రాజకియ పార్టీలు పోరాటాలు చేయాలని కోరారు.

## పోచమ్మ దేవతలను దర్శించుకున్న బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌశిక హరీ



రామగుండం జూలై 25, నిజం న్యూస్.రామగుండం నియోజకవర్గంలో అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో బొడ్రాయి గ్రామదేవతలు పోచమ్మ అమ్మవారి కొలుపు సందర్భంగా.. గ్రామస్తులు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు రామగుండం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్మిక నేత కౌశిక హరి పోచమ్మ అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి కొలుపు నిర్వాహకులకు పదివేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతలు పోచమ్మ అమ్మవారు ఈ గ్రామాన్ని చల్లగా చూడాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండి ఈ గ్రామంలోని రైతులు, రైతు కూలీలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామస్తులు కార్మిక నాయకులు కౌశిక హరిని,పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి నాయక్, రాయదండి ఎంపీటీసీ శరణ్య ,మధుకర్ రెడ్డి, గాలేంకి ధరంగుల, కుమార్, బోనగిరి కుమార్, బంటి ప్రసాద్, ఓలెపు మల్లేష్, రాపాక సమ్మయ్య, రవి, ఎల్లంపల్లి గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతర్గాం మండలంలో పర్యటన



రామగుండం జూలై 25, నిజం న్యూస్.రామగుండం నియోజకవర్గం లో గల,అంతర్గాం మండల పరిధిలోని మూర్మూర్ గ్రామంలో రామగుండం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్మిక నేత కౌశిక హరి పర్యటించారు. గత కొన్ని రోజుల క్రితం యాదండ్ల శ్రీకాంత్ అనే లారీ డ్రైవర్ కి మంచిర్యాల జిల్లాలోని ఓసిపిలో రెండు లారీలు డికొని ప్రమాదం జరిగిసంఘటనలో.. శ్రీకాంత్ ఒక కాలును పోగొట్టుకోని అనేకమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు అని తెలిసి,వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సందర్భంగా.. బాధితుల గోడు విన్న కౌశిక హరి అతి తొందరలోనే సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆర్థిక సహాయము అందించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. కాగా కార్మిక నాయకులు కౌశిక హరి మూర్మూర్ గ్రామ పర్యటన సందర్భంగా గాలెంకి ప్రసాద్ తన స్వగృహంలో కార్మిక నాయకునికి పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి నాయక్ మాజీ ఎంపీటీసీ శరణ్య, మధుకర్ రెడ్డి, గాలేంకి ,ధరంగుల కుమార్ ,బోనగిరి కుమార్, బంటి ప్రసాద్ ,ఓలెపు మల్లేష్ ,రాపాక సమ్మయ్య, రవి ,మూర్మూర్ గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్నవాంకుడోత్ కొమ్మలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



గూడూరు ప్రతినిధి జులై 25 (నిజం చెబుతాం) గూడూరు మండలం, చిర్రకుంట తండ గ్రామ పంచాయతీ పరిధిలోని బాణోత్ రెడ్య నాయక్ నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణోత్ రెడ్య నాయక్ గారు స్వర్గస్తులవగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకుడోత్ కొమ్మలు గారు వారి పార్థివ దేహాన్ని నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపి,దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందించి ఓదార్చడం జరిగింది వారితో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,గూడూరు పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య,మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ కిషన్, శ్రీను స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చెట్టు మీద కూలి వ్యక్తి దుర్మరణం




ఏటూరునాగారం జూలై 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్ నాగారం చిన్నపోయిన పల్లి మధ్యలో 163వ జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం . రహదారిపై చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన జాంగిర్ చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా భారీ వృక్షం తన మీద పడడంతో ఆక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటచేసుకుంది. సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.. జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షమును తొలగించారు. ప్రధాన రహదారిపై నిలిచిపోయాయి ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సైదగ్గరుండి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యతో బడ్జెట్లో మొండి చేయి



**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 25 నిజం న్యూస్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్డీఏ మిత్రపక్షాలైన ఏపీ బీహార్ ప్రభుత్వాలకు భారీ మొత్తంలో బడ్జెట్లో కేటాయింపులు చేసి మిగిలిన రాష్ట్రాలకు బడ్జెట్లో కక్ష సాధింపు చర్యలుగా కేటాయింపులో వివక్ష చూపించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి వివిధ పనుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని తెలంగాణ రాష్ట్రం అందిస్తుంది కానీ మోడీ మాత్రం కక్షపూరిత చర్యతో తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో కేటాయించడం పూర్తిగా రాష్ట్ర అభివృద్ధిని కించపరిచే విధంగా ఉన్నది తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురు ఎంపీలను ఎనిమిది మంది ఎమ్మెల్యేలను ఇద్దరు కేంద్ర మంత్రులు బడ్జెట్ కేటాయింపులు వివక్షత చూపెట్టినందుకు బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు, కేంద్ర మంత్రులు రాజీనామా చేసి వాళ్ల యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ మైక్రో మండల కార్యదర్శి మార్గం బాలకృష్ణ డిమాండ్ చేశారుడిమాండ్ చేశాడు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ నియంతృత విధానాలతో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాల హక్కులను కాపాడటంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజాపోరాటాలకి సిద్ధమవుతుందని బడ్జెట్ పత్రాలు దగ్ధం చేస్తూ ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ టౌన్ కార్యదర్శి యాకన్న అంజి నారాయణ లింగన్న జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఇంకా ఎన్నాళ్లు?




**- తక్షణమే ఎత్తివేయాలి. వామపక్ష నేత సాదుల శ్రీనివాస్ డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్). గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పెట్టిన అక్రమ కే సులు ఎత్తివేయాలని సిపిఎం నేత సాధుల శ్రీనివాస్ కోరారు. బుధవారంమానుకోట జిల్లా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు గిరిజన రైతులు సాలార్ తండా గిరిజన రైతుల కోసం చేసిన పోరాట%శీ% కేసులో భాగంగా నేడు వామపక్ష నేతలు సాదుల శ్రీనివాస్ పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ శివాజీ సురేందర్ వెంకన్న, బాలు కోర్టుకు హాజరైనారు.. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ పెరుగు కుమార్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పాలనలో సాలార్ తండా గిరిజన రైతుల కోసం వారి భూములు లాక్కుంటుంటే నాడు ఉద్యమిస్తే అక్రమంగా కేసులు పెట్టారన్నారు, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులపై కేసులు తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలన్నారు, కెసిఆర్ పాలనలో పదేళ్లు తెలంగాణ ప్రజలు నిర్బంధం ఎదుర్కొన్నారు,ఉద్యమకారులు కార్మికుల, రైతుల పై వామపక్ష పార్టీల నేతలు ఇతర పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులన్నీ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని పిఆర్టీయూ ధ్యేయం




**- కీసర రమేష్ రెడ్డి పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు**

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 25 నిజం న్యూస్ఉ పాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టీయూ ధ్యేయమని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.2024 సంవత్సర పిఆర్టీయూ సభ్యత్వ వారోత్సవాలను పురస్కరించుకొని సభ్యత్వ నమోదును మరిపెడ మండలంలోని మరిపెడ,గుండెపుడి,తానంచర్ల ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,బదిలీలు నిర్వహణ సానుకూలంగా జరగడానికి పిఆర్టీయూ సంఘం అవిశ్రాంతంగా కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, సంఘ బాధ్యులు దోమల లింగయ్య,ఆర్.యాకయ్య,గుగులోత్.వెంకన్న,గుర్రం.వెంకన్న,ఆర్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలుపై పోలీసులఉక్కు పాదం

గూడూరు ప్రతినిధి జులై 25 (నిజం చెబుతాం) గూడూరు మండలంలో ని ఏపూరు గ్రామంలో పోలీసులు తెల్లవారుజామునకు గుడుంబా స్థావరాలుపై దాడులు నిర్వహించి సుమారు 250 లీటర్ల జాగిరి వాష్ ను ధ్వంసం చేసి 15 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# లంబాడి రైతుల భూములను తీసుకోవడం మానుకోవాలి

**- వివిధ రకాల పనుల కోసం బక్క చిక్కిన సన్నకారు ,**
**చిన్న కారు లంబాడి రైతుల భూములే మీకు దొరికాయా?.**
**- ఒక్క సెంటు భూమిని కూడా అక్రమంగా తీసుకుంటే సహించేది లేదు.**
**- గిరిజన రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి రైతులకు ధైర్యం చెప్పిన**
**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,( జూలై 25,( నిజం న్యూస్)ఇటీవల మహబూబాబాద్ ప్రాంతంలో ఇతర ప్రాంతాల్లో అధికారులు తమ ఇష్టానుసారం దౌర్జన్యంగా రైతులకు ఒక్క రూపాయి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయంగా రైతులు తరతారాలుగా సాగుచేస్తున్న భూమిని పట్టాలు ఉన్నప్పటికీ అక్రమంగా లాగేసుకోవడం తీవ్రమైనచర్యగాపరిగణిస్తున్నామని,ఇట్టి విషయంలో రెవెన్యూ పోలీస్ యంత్రాంగం తమ పద్ధతులను మార్చుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ హెచ్చరించారు. లంబాడి ఎస్టీల రైతుల తరఫున నిలబడి చట్టాన్ని కాపాడవలసిన అధికార యంత్రాంగం కంచె చేను మేసినట్టు గా ఇష్టం వచ్చిన రీతిగా పేదల భూమిని గుంజుకుంటున్నరని గత ప్రభుత్వం తప్పుడు విధానాలు వల్ల ఇప్పటికే మెడికల్ కాలేజీలు కలెక్టర్ ఆఫీసులో రకరకాల పేరు తోటి గత ప్రభుత్వం భూములు గుంజుకోవటం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనా అని చెబుతున్న ఈ ప్రభుత్వం మరల ఒక ఆనవాయితీగా మారిందని వారు చేసిన తప్పులనే చేస్తుందని ఈ పద్ధతి మార్చుకోవాలని ఇట్టి అంశంలో భవిష్యత్తులో రైతుల భూమికి జోలికి వస్తే ఊరుకొనేది లేదని ఆయన అన్నారు. ఈ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మరల మహబూబాబాద్ ప్రాంతంలోని బీసీ కాలనీ దగ్గర ఉన్న సర్వే 551లో రైతులకు పట్టాలు ఉన్నప్పటికీ ఎటువంటి కనీస నోటీసులు గాని ఏమి గాని ఇవ్వకుండా రైతుల భూమిని హోంగార్డ్స్ కు ఇండ్ల స్థలాలు పేరుతో ఇస్తున్నామని చెప్పి భూములపై రెవెన్యూ , పోలీసు యంత్రాంగం దౌర్జన్యంగా వచ్చి రైతుల పంటను, నాశనం చేయడం ఏమిటని అందులో నిర్మించుకుని ఉన్న నివాస ప్రాంతాలను దౌర్జన్యంగా ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని ఆట్టి బాధ్యులపై తక్షణమే ప్రభుత్వ చట్టాల ప్రకారం గా ఎస్సీ, ఎస్టీ యాక్ట్ నమోదు చేయవలసిన పరిస్థితి నెలకొంటాయని అన్నారు.ఇటువంటి తప్పుడు పనులు చేసే అధికారులు కనీసం ముందుగా జిల్లా కలెక్టర్ఆ భూమి దగ్గరకొచ్చి ఉన్నతాధికారులు కలెక్టర్ వచ్చి పరిశీలించిన అనంతరమే ఇటువంటి భూముల విషయంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ఈ మధ్యకాలంలో దళితుల గిరిజనుల భూములు లాక్కోవడం పరిపాటిగా మారిందని ఆయన అన్నారు.తరతరాలుగా ఆ భూమిని పోడు చేసి కష్టపడి పంటలు పండించే కాపాడుకొని వస్తున్నటువంటి రైతులు బయటికి వెళ్లగొడితే వాళ్ల పరిస్థితి ఏం కావాలని, వారిని భూమి నుంచి పంపిస్తే వారికి ఉపాధి ఎవరు కల్పిస్తారని?వారికి పునరావాసం ఉపాధి అవకాశాలు ఎక్కడ వెతుక్కోవాలని ఆయన ఆవేదన వ్యక్త%శీ% చేసారు.ఈ సందర్భంగారైతుల నుంచి వినతిపత్రం స్వీకరించిన హుస్సేన్ నాయక్ అనంతరం జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ తో ఫోన్లో మాట్లాడుతూ, బీసీ కాలనీ వద్ద ఉన్నటువంటి పదిమంది రైతుల భూముల జోలికి జిల్లా పోలీసులు తొందరపడి వెళ్ళారాదని, రైతులను ఇబ్బందులను గురి చేయవద్దని ఆయన సూచి%శీ%చారు.తక్షణమే ఇట్టి విషయంలో భూముల జోలికి వెళ్లకుండా జాతీయ కమిషన్ తగు సూచనలు చేసారు. జాతీయ కమిషన్ ద్వారా తదుపరి ఆదేశాలు వచ్చేవరకు భూముల జోలికి వెళ్లకూడదని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించిన అధికారులు బాధ్యులు కావాల్సి వస్తుందని కాబట్టి చట్టాన్ని ప్రజలను కాపాడవలసిన బాధ్యత మీపై ఉందని ఎస్పీ కి తగు ఆదేశాలు ఫోన్లో ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి ,ఎస్టి కమీషన్ ఆదేశాల మేరకు ముందుకు పోతనని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు అంగోత్ హనుమ,భానోత్ హర్యా భానోత్ బద్య, బానోత్ నర్సింగ్,బానోత్ లక్ష్మి, బానోత్ రాజేష్,బానోత్ రవి, బానోత్ రమేష్, అంగోత్ శ్రీను, భానోత్ కృష్ణ,బానోత్ కిరణ్, భానోత్ సురేష్ దితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన, బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్) హైదరాబాద్ లోని జాతీయ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి మహబూబాబాద్ జిల్లాలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల బయ్యారం నామాలపాడు లో ప్రిన్సిపల్ ఈ ఎం ఆర్ ఎస్ కురవి పాఠశాలలో హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న ఉద్యోగుల అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి వారిని సస్పెండ్ చేయాలని వినతి పత్రం అందజేస్తూ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ. మహబూబాబాద్ బయ్యారం ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న రవి బాబు గిరిజన లంబాడి విద్యార్థుల పట్ల జాతి వివక్ష చూపుతూ ఏక పదజాలంతో విద్యార్థులను దూషిస్తున్నాడు. అవుట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో సొసైటీ నియమ నిబంధనలను పాటించకుండా అర్హత లేని వారిని తనకు అనుకూలంగా వ్యవహరించే వారి దగ్గర నుండి లంచాలకు ఆశపడి వారినే ఉద్యోగులుగానియమించుకుంటున్నాడు. అదేవిధంగా గత సంవత్సరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి మరియు హాస్టల్లో పనిచేసే మహిళ వర్కర్ వారిద్దరి మధ్య ఆ సాంఘిక కార్యకలాపాలు జరిగినా కూడా హాస్టల్లో పనిచేసే మహిళ వర్కర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారి వద్ద నుండి మామూళ్లకు ఆశపడి తిరిగి విధులలోకి తీసుకున్నాడు. అదేవిధంగా ఆ పాఠశాలలో మెనూ ప్రకారం ఆహారం అందించకుండా అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఆ పాఠశాలలో తీవ్రమైన నీటి సమస్య ఉన్నా కూడా వాటిని పట్టించుకోవడం లేదు. పాఠశాలపై ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా విద్యార్థి విద్యార్థినులను తన ఆధీనంలో ఉండే విధంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పిల్లలకు నచ్చే ఉపాధ్యాయులను తీసివేసి తనకు అనుకూలంగా వ్యవహరించేఉపాధ్యాయులను తీసుకుంటున్నాడు.ఈఎంఆర్ఎస్ కురవి లోని హాస్టల్ వార్డెన్ అవినీతి అక్రమాలు కొరవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఔట్సోర్సింగ్ విధానంలో హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న నాగేశ్వరరావు సొసైటీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ హాస్టల్లో పనిచేయడానికి తన సొంత నిర్ణయం మేరకు ప్రిన్సిపాల్ తో సంబంధం లేకుండా సరోజన అనే మహిళను విధులలోకి తీసుకొని ఆమెకు అక్రమంగా పిల్లల పొట్టలు కొడుతూ పిల్లలకు పెట్టే బియ్యాన్ని ఆమెకు ఆటోలలో తరలిస్తున్నాడు అదేవిధంగా హాస్టల్లో ఉండే పప్పు దినుసులు నూనె ప్యాకెట్లు ప్రిన్సిపల్ స్కూల్లో లేని సమయంలో ట్రాక్టర్లలో వేసుకుని తరలించుకునేవాడు హాస్టల్ నుండి వస్తువులు బయటికి వచ్చాయి ప్రదేశాలలో హాస్టల్లో సీసీ కెమెరా పనిచేయకుండా చేసి తను చేసే అవినీతి కార్యక్రమాలు బయట పెట్టకుండాచూసుకుంటున్నాడు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై సమగ్ర విచారణ జరిపించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేపించాలని కోరగా హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించారు.

## అక్రమ స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిఘా

**- గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు.**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబ్ జిల్లా ప్రతిని ధి, జూలై 25,( నిజం న్యూస్).మహబూబాబాద్ లోని కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ , ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హతకలిగినరేడియాలజిస్టులను లేడీ అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, పట్టణంలో ఉన్న (32) స్కానింగ్ సెంటర్లు ను కమిటీ సభ్యులు తరచుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను, తనిఖీ చేయాలని, స్కానింగ్ కు సంబంధించిన సేవల కోసం వచ్చిన వారి వివరాలుతెలుసుకోవాలన్నారు జిల్లాలోనీ నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా, కళాజాతుల ద్వారా, పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, లతో ప్రచారం నిర్వహించాలని,అంగన్వాడి, ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, శాఖలు స్కానింగ్ సెంటర్లో, నిర్వహణ పై నిఘా పెట్టి సమన్వయంతో పని చేయాలన్నారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లా వైద్య అధికారిని డాక్టర్ కళావతి బాయి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు, ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు, పోలీస్, న్యాయ, వైద్య, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## మావోయిస్టులకు ఆశ్రమం కల్పించవద్దు

**- లంబాడీ తండాలో గ్రామ ప్రజలకు అవగాహన ఎస్సై తాజుద్దీన్.**



ఏటూరునాగారం జూలై25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండల కేంద్రంలోని కోయగూడా ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లంబాడీ తండా గ్రామంలో గురువారం రోజు ఎస్సై తాజుద్దీన్,తన సిబ్బందితో కలిసి మావోయిస్టుల పోస్టర్లను చూపించి అవగాహన సదస్సు నిర్వహించారు. మావోయిస్టుల వలన కలిగే నష్టాలు, చట్ట విరోధక పనులు వారి మీద ఉన్న రివార్డుల గురించి వివరించారు.అనంతరం మావోయిస్టులకు ఆశ్రమం కల్పించవద్దని,గ్రామంలో ఎవరైనా అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## సర్వీసు నిబంధనల జీవోలను సవరించి బిఈడితో నియామకమైన ఎస్జీటీలకు పిఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య**




తొర్రూర్ జులై 25(నిజం న్యూస్)ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారి సహకారంతో టెట్ వివాదం పరిష్కరించుకొని పదోన్నతులు బదిలీలకు అనుమతి సాధించుకొని ప్రభుత్వ దృఢ సంకల్పంతో న్యాయవివాదాలను అధిగమించి పదోన్నతులు బదిలీలు సాధించుకున్నాము. హడావిడిగా నిర్వహించిన పదోన్నతులు బదిలీలలో కొన్ని పొరపాట్లు కొందరికి నష్టం జరిగినప్పటికీ స్థూలంగా ఒక సంక్షోభం పరిష్కారమైంది. వ్యక్తిగతంగా నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్స్ సానుకూల పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ కృషి చేస్తున్నది. పండిట్, పీఈటి పోస్టుల అప్గ్రేడేషన్ ద్వారా దశాబ్దాలుగా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య కొనసాగుతున్న వివక్ష సమసిపోయింది. అదేవిధంగా సర్వీస్ నిబంధనల జీవోలు 11%ం%12 లను సవరించి డిగ్రీ బిఈడి తో నియామకమైన ఎస్జీటీలకు పిఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని, నాన్ జాయినింగ్ ఖాళీల్లో పదోన్నతులు సాధన కోసం టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తున్నది. ఈరోజు తొర్రూరులో జయంతి కాలనీ ,వెలికట్ట, హరిపిరాల, మాటేడు హైస్కూలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే.బిక్షపతి, ప్రధాన కార్యదర్శి డి. యాకూబ్, జి. రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా వైద్య అధికారిగా ముదలి వసంతరావు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 25, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య అధికారిగా ముదలి వసంతరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వసంతరావు వరంగల్ వైద్య కళాశాలలో 1986లో ఎంబిబిఎస్ పూర్తి చేసి, 98లో గవర్నమెంట్ సర్వీసెస్ గా జాయిన్ అయ్యారు. వివిధ హోదాల్లో పని చేసిన ఆయన రెండు సంవత్సరాలు పెద్దపల్లిలో బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల ఇంచార్జ్ జిల్లా వైద్య అధికారిగా నియామకం అయ్యారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ను మర్యాద పూర్వకంగా కలిశారు.



## సామాజిక ఆస్పత్రికి రూ.30వేల సామాగ్రి అందజేత



ఏటూరునాగారం జూలై 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలం సామాజిక ఆస్పత్రికి మండల కేంద్రానికి చెందిన నాగుల చంద్రకళ, సింధు దిలీప్, అనూష సాయికిరణ్లు గురువారం అందజేశారు. నాగుల రవీందర్ జ్ఞాపకార్థం ఆమె భార్య చంద్రకళ, వారి కుటుంబ సభ్యులు రూ. 30వేలు విలువ చేసే ఎయిర్బెడ్, సక్షన్ మిషన్, వీల్చైర్లను సామాజిక ఆస్పత్రికి రోగుల అవసరాల నిమిత్తం ఉచితంగా అందజేశారు. సామాగ్రిని అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులకు ఆస్పత్రికి సూపరింటెండెంట్ సురేష్కుమార్, వైద్యులు రాకేష్, సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు. సామాజిక ఆస్పత్రికి ఇలాంటి దాతలు మునుముందు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింగరావు, అలువాలశ్రీనివాస్, ఇర్సవడ్ల సంతోష్, నాగుల రమేష్, మాచర్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకునికి బెస్ట్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ అవార్డు




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 25( నిజం న్యూస్ ) స్థానిక జయముఖి ఆటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం రోజున హైదరాబాద్ లో వివిధ కళాశాల ట్రైనింగ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్లు తో ఎచ్ ఆర్ తో సమావేశం జరిగింది. దానిలో జయముఖి కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ కి గ్రామీణ ప్రాతం లో వివిధ విభాగాల ని విద్యార్థులు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని డాక్టర్ శ్రీ రామ్ కి బెస్ట్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ని చారి సర్ దగ్గర నుండి తీసుకున్న రాని కళాశాల యాజమాన్యం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసి శ్రీ రామ్ ని అభినందించారు. ఈ సందర్భముగా కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ " విద్యార్థుల్లో ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్ మెంట్ పొంది తల్లిదండ్రులు కళలను నిజం చెయ్యాలి మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ చెప్పిన సూచనలు అమలు చేసుకుంటు ఉద్యోగ అవకాశం సాధించలని విద్యార్థులకు తెలియజేసి అవార్డు పొందిన శ్రీ రామ్ నిఅభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు,శ్రీ శంకర్ రెడ్డి గారు,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %జ%. జానకి గారు ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాస రావు గారు , అకాడమీ డీన్ . హమీద్ పాషా, వివిధ విభాగాల అధిపతులు అవార్డు పొందిన డాక్టర్ శ్రీ రామ్ ని అభినందించారు.

# నేరస్థులు తప్పు చేయాలంటే భయపడాలి

- ప్రజలలో ధైర్యం నింపాలి, నమ్మకాన్ని పెంచాలి.
- ఈ ఆరు నెలలో 146 కన్విక్షన్స్ రావడం అభినందనీయం.
- నేరస్తులకు శిక్షలు పడటం లో కోర్ట్ డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం.
- కోర్ట్ లో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలి.
- నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలి.






ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్)కోర్ట్ లో చార్జి షీట్ వేసిన ప్రతి కంటేస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, ఎస్సై,సిఐ లు న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.కేసులు నమోదు అయి కోర్ట్ లలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ( కోడ్) కోర్ట్ డ్యూటీ అధికారులతో జిల్లా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ రోజు సమావేశామైయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక వైద్య అధారాలను సేకరించి వాటి సరైన పద్దతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుంది అని తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపోందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు.నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెల నుండి ఒక సంవత్సరం లోపైన శిక్షపడటం ద్వారా నేరస్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని. అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్థుడికి శిక్షను విధించడం ద్వారా నేరస్థులకు నేరాలు చేయాలంటే బయపడుతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోబాలకు, వత్తిడికి ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలని, అలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్హెచ్ఓ లకు గాని, పై అధికారులకు గాని తెలియజేయాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండ జాగ్రత్తపడాలని, ఏదైనా కేసు ట్రయల్స్ కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ -2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్ -2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విదంగా సాక్షుల మాండలిక భాష లోనే వ్రాసే టట్లు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీ నీ కోర్టు లో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిష్టర్ ను మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. కోర్ట్ కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలనికేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని, ఎప్పటికప్పుడు సి సి నెంబర్ లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయి లు కోర్ట్ కు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సై లకు, ఇన్స్పెక్టర్ లకు తెలియజేయాలని, కోర్టు డ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు, ఎస్హెచ్ఓ లు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే కోర్ట్ డ్యూటీ అధికారులు బాగా పని చేస్తే అవార్డులు రివార్డులు వస్తాయని, విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయని, కావున ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లా కు, పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్.ఐ పవన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటి ఎన్నిక



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 25, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ సందిలో లేబర్ అడ్డలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన పట్టణ కమిటీ వేయడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా అక్కేనపెల్లి భాస్కర్, పట్టణ అధ్యక్షుడు ఏదునూరు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మాసప్ప, ప్రధాన కార్యదర్శి అక్కెనపెల్లి మల్లేష్, సాలహారులు డి. కరుణాకర్, కోశాధికారిగా సూరబాబును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యులు యాదగిరి, బాలు, కరుణాకర్, దుర్గయ్య, శంకర్, బాబు, రవి, వికాస్, నవీన్, మహేష్, జపర్, రాజు, రాజయ్య, పోశయ్య, శ్రీనివాస్, నాగరాజ్, దిలీప్, కార్మికులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు రాతలు మానుకోవాలి

- నక్క సైదులు అనే వ్యక్తి కి పైసలకు ఎలాంటి సంబంధం లేదు
- పోక్సోకేసు బాధితురాలు తల్లిదండ్రులు ఆరోపణ.






కురవి,నిజంచెపుతాం,జూలై, 25:మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు గ్రామ హరిదాసు తండాలో పోక్సో కేసు రాజీ పై పెద్దమనుషులు రూ.6.50లక్షలు హంఫట్ చేసిన వార్తలు ను నిజాం పత్రికలో ప్రచురించగా బాధితురాలికి 15 లక్షలు అన్ని 8 లక్షల 50 వేల రూపాయలు అప్పచెప్పిరు.,మిగతావి 6,50,000 పెద్దమనుషులు నుండి రాలేదని బాధితురాలు తల్లిదండ్రులు కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని,అమ్మాయి తల్లిదండ్రులు చెప్పిన ప్రకారం పత్రికా విలేకరులకు చెప్పిన విషయం పెద్ద మనుషుల దగ్గర వున్న 4 లక్షల రూపాయలు దగ్గర పెట్టుకొని అడుగుతే లేవు అని సమాధానం ఇస్తూ ఆ కేసు కొట్టుడు పోయిందని డబ్బులు ఇవ్వట్లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయాన్ని పత్రిక విలేకరులకు తెలిపారు.దీని ఆధారంగా వార్త ప్రచురించగా ఆ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ కేసులో ఉన్నటువంటి పెద్ద మనుషుగా ఉన్న వాళ్లందరి పేర్లు పెట్టకుండా కేవలం ఒక్కరు పేర్లు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు అన్ని బాధితురాలు తల్లిదండ్రులు ఆరోపించారు.నక్క సైదులు పేర్లు పెట్టి సోషల్ మీడియాలో తప్పుడుగా రాసి ప్రచారం చేసున్న వ్యక్తి పై పోక్సో కేసు బాధ్యతరాలు తల్లిదండ్రులు మండిపడ్డారు.మాజీ ఎంపీటీసీ కిషన్ మా పైసలు ఆపుకున్నారన్ని అమ్మాయి తల్లిదండ్రులు చెప్పినారు.అంతేగాని నక్క సైదులు అనే వ్యక్తి మాకు సహాయం చేశాడు గానీ మా పైసల్ విషయంలో ఎలాంటి మోసం చేయలేదు అమ్మాయి తల్లిదండ్రులు తెలిపారు,ఆయన ద్వారా మాకు ఈ కేసులో న్యాయం జరిగిందన్నారు.అట్టి డబ్బులు ఆయన కాడ లేవు అన్ని అమ్మాయి తల్లిదండ్రులు గురువారం మీడియా ముందుకు వచ్చి నిజం పత్రికలో వచ్చిన వార్త విలేకరితో మాట్లాడడం జరిగింది.,మా అమ్మాయి కేసులో పెద్దమనుషులుగా ఉన్న వారిలో నక్క సైదులు పంచాయితీ చేశారుగాని మాకు ఇచ్చే పైసలుకు తనుసంబంధం లేదు.,బాధితురాలు తల్లిదండ్రులు నిజం పత్రిక విలేఖరి రోషయ్య ముందుకు వచ్చి ముక్తకంఠంతో చెప్పారు.తన పైన వాట్సాప్ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కొందరు కావాలనే తనపై తప్పుగా రాస్తున్నారన్నారు.తనకు ఈ డబ్బులకు ఎలాంటి సంబంధం లేదని అమ్మాయి తల్లిదండ్రులు పేర్కొన్నారు.,భార్య చెప్పిన ఆధారంగా ఆ రోజున మా భర్తకు తెలిసి తెలియక మీడియా ముందుకు వచ్చి తనపై తప్పుగా మాట్లాడడం జరిగిందన్నారం. మా అమ్మాయి కేసు విషయంలో సహాయ సహకారాలు అందించారు అంతేతప్ప మమ్ములను ఏలాంటి ఇబ్బందులు పెట్టలేదన్ని,నక్క సైదులు అనే వ్యక్తికి డబ్బులకు తనకు సంబంధం లేదని దీనికి సంబంధించిన వ్యక్తుల దగ్గర డబ్బులు ఉన్నాయన్నారు. స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇంత వరకు మాకు ఇచ్చే పైసల్ అందజేయంలేదని అమ్మాయి తల్లిదండ్రులు బాధపడ్డారు.నక్క సైదులు డబ్బులు తీసుకున్నారని సోషల్ మీడియాలో తప్పుగా రాసి పెడుతున్నారని మండిపడ్డారు. సైదులు అనే వ్యక్తిపై వారికి పడి పడను వారు తప్పుడుగా బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని అమ్మాయి తల్లిదండ్రులు వేడుకున్నారు.

# విగ్రహా ఆవిష్కరణ చేయకుండా అవమాన పరుస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

**- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్:**



కొనరావుపేట, జూలై 25, (నిజం చెపుతాం)రిజర్వేషన్ల పితామహుడు కోట్లాది బహుజనల ఆరాధ్యదైవం అయిన ఛత్రపతి సాహు మహారాజ్ విగ్రహాన్ని ఏర్పట్ చేసి ముసుగు తీయకుండా అతన్ని అవమాన పరుస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొనరావుపేట ఎస్ఐ కి భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తను మాట్లడుతూ కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో గత 10సం క్రితం ఊరు ఎంట్రెన్స్ లో చెరువు కట్ట పైన ఛత్రపతి సాహు మహారాజ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ ఏర్పాటును స్వాగతిస్తూనమని విగ్రహ ప్రతిష్ట అభినందనీయ మని, కానీ ఏర్పాటు చేసి 10సం అవుతున్న విగ్రహ ముసుగు తొలగించ కూడా ఆవిష్కరణ చేయక పోవడం అవమాన పరచడమే అనీ, కోట్లాది బహుజన ప్రజల మనోభావాలను దెబ్బతీయడం అని అన్నారు. మరాఠా బోస్లె రాజవంశనికి చెంది కొల్హాపూర్ రాష్ట్రానికి రాజుగా ఉండి ఆ రోజుల్లోనే తన రాజ్యంలో ప్రజలను అందరినీ సమాన దృష్టిలో చూస్తూ అందరికీ సమాన అవకాశాలు కల్పించడం కోసం నిమ్న కులాల, కులేతర వారికి రిజర్వేషన్లు కల్పించి అందరికీ సమన అవకాశాలు కల్పించారని, కుల మత బేధాలు లేకుండా అందరికీ విద్యను అందించి, ప్రాజ్యామ్య వదిగా, సంఘ సంస్కర్తగా, నిలుచారని అన్నారు, భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క విప్లవాత్మక ఆలోచనలు, తెలివి తేటలు చూసి బాబా సాహెబ్ కు అన్ని విధాలుగా అండగా నిలిచారని అన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముసుగు తీయకుండా అతన్ని అవమాన పరచడం బాధాకరం అని అన్నారు. వెంటనే విగ్రహాన్ని ఆవిష్కరించాలని లేదంటే జిల్లాలో ఉన్న అన్ని దళిత, బహుజన సంఘాలను కలుపుకొని మేమే ఆవిష్కరిస్తం అని హెచ్చరించారు.

# అన్ని వర్గాల అభివృద్ధి ని కాంక్షించే బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

- జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్
- మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేష్



చందుర్తి జూలై 25(నిజం న్యూస్):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి వైపు పయనింపజేసేటట్లు ఉందని బిజెపి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ " బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కేంద్ర బడ్జెట్ పైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్కారు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలుపరచలేదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం జనం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన ఏ ఒక్కరికి చందుర్తి మండలం లో ఇల్లు మందూరు కాలేదని, మూడెకరాల భూమి కోసం దళితులు కూడా ఎదురు చూశారని ఆ వాగ్దానం కూడా నెరవేరలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటిన కేవలం ఉచిత బస్సు తప్ప ఇప్పటివరకు చేసిందేమీ లేదన్నారు. రైతు రుణమాఫీ లో అనేకమందికి ఇప్పటికీ రుణమాఫీ కాకపోవడం వల్ల రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు సముచిత స్థానం ఇచ్చారని అన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర సర్కారు ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనింపజేసేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పేరుక గంగరాజు, చింతకుంట సాగర్, లక్కర్స్ శశి కుమార్, గొంటి రాజు, మేడిశెట్టి శ్రీహరి, నేతి కుంట బాలరాజు, బొంబోతుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ బ్యూరో జూలై 25( నిజం చెబుతాం ప్రతినిధి ) గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులతో ధరణి, ప్రభుత్వ స్థలాల రక్షణ, వివిధ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, మండలాల వారీగా వివిధ దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురి కాకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు చెరువు భూములను కబ్జా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన దృశ్య విద్యార్థులకు ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని, అలాగే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందజేయాలని సూచించారు. ధరణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సదుపాయాల పై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్రుష్టి



కల్వకుర్తి జులై 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజానీకానికి ప్రైవేట్ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనేదే నా లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆ దిశగా కల్వకుర్తి పట్టణంలో నియోజకవర్గ ప్రజానీకానికి వంద పడకల ఆసుపత్రి ని పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాము అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్ లో 50 పడకల ఆసుపత్రి ని అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభ్యర్థిస్తామని ఆయన వెంటనే కల్వకుర్తి ప్రజానీకానికి ఆసుపత్రిలో అమాల్ లోకి తెస్తారని కల్వకుర్తి ప్రజలకు మేలు చేకూరుస్తారని ఆశిస్తున్న అని అన్నారు.

# రైతు భీమా దరఖాస్తు చేసుకోండి - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సురేష్



కల్వకుర్తి తలకొండపల్లి జులై 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టానున్న రైతు బీమా పథకం 2024 - 2025 పాలసీ సంవత్సరంలో ఇంతకు ముందు రైతు బీమా చేసుకున్న రైతులు ఈ సంవత్సరంలో రైతు బీమా (రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల బీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నది. కావున రైతులు ఈ యొక్క అవకాశాన్ని చదివినియోగం చేసుకోవాలని సురేష్ అన్నారు. వచ్చేనెల ఆగస్టు 30 -08-2024వ తేదీ లోగా అర్హులైన రైతులందరూ రైతు భీమా కోసం నమోదు చేయించుకోవాలి.అర్హులైన రైతులు :- (1) తేదీ 14-08-1965 నుండి14-08-2006 వరకు పుట్టిన వారై ఉండాలి.(2) తేదీ 28-06-2024 లోపు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు.(3) 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన,కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు.(4) ఇదివరకు రైతు భీమా నమోదు చేయని రైతులు, వారి యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు నామిని పేరు నామిని ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు భీమా నమోదు చేయించుకోవాలి.

# కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



కల్వకుర్తి పట్టణం జులై 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు, ఆస్పత్రి బృందం పనితీరు పై పలు వార్డులోకి వెళ్లి ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న రోగులతో మాట్లాడారు. అనంతరం ల్యాబ్ తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ సత్యంతో మాట్లాడి ల్యాబ్ కు సంబంధించిన పరీక్షలు ఎక్విప్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శివరాం కు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

## కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**– ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్.**



మహేశ్వరం, జూలై 25 నిజం, న్యూస్ ప్రతినిధి:కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ అన్నారు. గురువారం మహేశ్వరంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులతో వేలిముద్ర వేయించే ప్రతిపాదనను రద్దు చేయాలని వారు అన్నారు. సంక్షేమ బోర్డు లో ఉన్న వేలకోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని వారు తెలిపారు. సహజ మరణాలకు ఐదు లక్షలు ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల కేసులను తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎటువంటి సమస్యలు ఉండవని చెప్పుకొచ్చారు



శేరిలింగంపల్లి, 25 జులై ( నిజాం చెపుతాం ):- శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా స్థానిక శాసనసభ్యులు అరికేపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు బోయినపల్లి వినోద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో సీనియర్ కాంగ్రెసు నాయకులు యం.అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## అందమైన ఆభరణాలు అందాల తారలతో తలుక్కుమన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్






శేరిలింగంపల్లి, 25 జులై (నిజాం చెపుతాం ):- శేరిలింగంపల్లి చందానగర్ షో రూమ్ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ప్రవేశపెడుతుంది ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. మనిషి చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ,ఈ షో యొక్క సందేశం ఎక్స్పీరియన్స్ వేరియబుల్ ఆర్ట్ ని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షోకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శరణ్య ప్రదీప్ ప్రారంభించారు. ఈ ప్రారంభం వినియోగదారులు,శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో జరిగింది. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు,వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి,ప్రెష్యా జాతిరత్నాభరణాల సముదాయం, ఎత్నిక్స్ హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు,జోల్ అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి,డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్%డ%డైమండ్స్ చందానగర్ లో 25 జులై నుండి 28 జులై,2024 వరకు నిర్వహించబడుతుంది. ఈ ఆర్టిస్ట్రీ షోలో, 100% నిజమైన ఆఫర్లను ఆస్వాదించండి. బంగారు ఆభరణాల వేల్యూ ఎడిషన్ పై 25% వరకు తగ్గింపు,స్టడెడ్ జ్యువెలరీ వేల్యూ ఎడిషన్ పై ఫ్లాట్ 25% తగ్గింపు మరియు వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శరణ్య ప్రదీప్ మాట్లాడుతూ,మార్బల్ గోల్డెన్ డైమండ్స్ లో కలెక్షన్స్ చాలా బాగుంటాయని అన్నారు. ఈ ఆర్టిస్ట్రీ షో కి నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషం అని వ్యక్తం చేశారు. డైమండ్స్ లో ఇన్ని కలెక్షన్స్ ఎప్పుడు చూడలేదని ఆశ్చర్యపోయారు. మలబార్ లో గోల్డెన్ నా డైమండ్స్ అయినా సిల్వర్ అయినా చాలా నాణ్యతగా ఉంటుందని అన్నారు. ఈ ఆర్టిస్ట్ షో రానున్న మూడు రోజులు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మలబార్ కి విచ్చేసి కలెక్షన్స్ ని చూసి నచ్చితే కొనాలని కోరారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ నూతన కార్య వర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్)ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ న్యూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి అవసరమైతే, సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ లోని సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు మహేష్ గౌడ్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ నరసింహ, జె సుధాకర్, ట్రెజరర్ శ్రీనివాస్, పరమేష్ చారి, దాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ ఆంక్షలు లేకుండా అమలు చేయాలి






**– బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

మహేశ్వరం, జూలై 25 నిజం, న్యూస్ ప్రతినిధి:రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు లేకుండా అమలు చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలల పాటు కాలయాపన చేసి జీవో నెంబర్ 567 పేరుతో ఆంక్షలు ఉరితాడును రైతులకు బిగించిన కాంగ్రెస్ పార్టీని రైతులు క్షమించరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం తుక్కుగూడలో శ్రీ కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని రైతు హామీల నుండి ఈ ప్రభుత్వం పారిపోతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రైతులకు అండగా నిలబడి ఈ ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా పోరాడటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో మోసపోయిన రైతులకు అండగా నిలబడేందుకు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా 27 వ తేదీన హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేరోజు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతులతో సమావేశమై సంతకా ల ఉద్యమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బిజెపి కిసాన్ మోర్చ నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుల సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న రైతు భరోసా నిధులను నేటి వరకు రైతుల ఖాతాలలో జమ చేయని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దే నన్నారు . బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్ మాట్లాడుతూ..కిసాన్ మోర్చా క్షేత్రస్థాయిలో మండల కమిటీలను గ్రామ కమిటీలను బలోపేతం చేసి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడటానికి సిద్ధం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి. యాదిష్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమటి జగన్మోహన్ రెడ్డి, మరిపల్లి అంజయ్య యాదవ్, మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్, నరసింహారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, మిద్దె సుదర్శన్ రెడ్డి, కొత్త రామ్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మోరా నరసింహారెడ్డి, పోతర్ల సుదర్శన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై తో కలిసి పాల్గొన్న...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి, 25 జులై (నిజాం చెపుతాం ):- ఈరోజు 25 వ కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా సి.ఏం.ఆర్ కాలేజీ వారు కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన 527 మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై , జమ్మూ %డ% కాశ్మీర్ స్టడీ సెంటర్ ఛైర్మెన్ తిరుపతి రావు , కమాండెంట్ రమేష్,ఎయిర్ కమాండర్ వి.ఏం రెడ్డి , ఐఎఎస్ అధికారి ఎల్.వి సుబ్రమణ్యం, సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, ప్రియాంక ధర్మపురి, శిల్పా , మిస్ ఇండియా రన్నర్ అప్ స్వాతి కుమార్, సి.ఏం.ఆర్ కాలేజీ ఛైర్మన్ గోపాల్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు తో మరియు కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు వీర నారీమణులు సునీత రామచందర్, శారదా గోపయ్య, అనురాధ రవి ప్రసాద్, శివ్ నీలా పసరి శ్రీనివాసులు ను సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సైనికులు దేశం కోసం వారి కుటుంబాలను, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మనకోసం, భావితరాల వారికోసం కార్గిల్ యుద్ధంలో పోరాడి మనకు విజయానందించి వీరమరణం పొందిన 527 మంది అమరవీరుల త్యాగాలను మరిచిపోకుండా స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు, వారి కుటుంబీకులను అభినందించారు, అలాగే మన కోసం ,దేశం కోసం ప్రతి పౌరుడి భద్రత కోసం దేశ సరిహద్దుల్లో పని చేసే ప్రతి సైనికుడి వల్లనే మనం ఇక్కడ ఇంత భద్రంగా ఉండగలుగుతున్నామన్నారు, ప్రతి ఒక్క పౌరుడు మన సైనికులను మనం గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సి.ఏం.ఆర్ కాలేజీ యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్







నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 25 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లాలోని మక్తల్, మరికల్, నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీపత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితునీ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా చేపనపేట గ్రామానికి చెందిన పోలాకి అప్పలనాయుడు వయస్సు 43 సంవత్సరాలు గల వ్యక్తి నారాయణపేట జిల్లాలో తాజాగా జరిగిన ఆరు దొంగతనాలకు సంబంధించిన నిందితుడిగా ఉన్న అప్పలనాయుడు ఇంట్లో అందరూ ఉండగానే చోరీ చేసేవాడని ఎస్పీ వెల్లడించారు. నారాయణపేట, మక్తల్, మరికల్ పరిధిలో తాజాగా ఆరు చోరీలు చేసినట్లు తెలిపారు. గతంలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పరిధిలో కూడా దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. తమ విచారణలో ఇప్పటివరకు సుమారు 90 కి పైగా దొంగతనాలు చేసినాడని, తాజాగా చోరీ చేసిన 6 కేసులకు సంబంధించిన 75 తులాల బంగారం, 35 తులాల వెండి, నాలుగు లక్షల నగదును రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుండి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో కర్ణాటక రాష్ట్రం రాయచూరులో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్ళీ దొంగతనాలకు పాల్పడేవాడని తెలిపారు. నిందితుడు దొంగతనాలు చేసేందుకు ఇంట్లోని చిన్న చిన్న వస్తువులను ఉపయోగించేవాడని తెలిపారు. గురువారం ఉదయం మక్తల్ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డి.ఎస్.పి. ఎన్ లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుని చేదించి నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సిఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురళి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్, ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ అభినందించి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఘనంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



మహేశ్వరం, జూలై 25 నిజం,న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్నటువంటి శిక్షా సప్తహ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజుకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు పాటలు,డ్యాన్స్ మరియు నాటక ప్రదర్శనలు చేశారు. దేశభక్తి గురించి,మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ప్రత్యేకత గురించి, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, గిరిజన సంస్కృతుల ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటుగా సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహానా,మాధవి,కృష్ణవేణి,నరసింహ,అనిల్,తేజ,సాయి, అజ్గర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు




**– మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**

మహేశ్వరం, జూలై 25 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు బోనాల పండుగలు ప్రతీకలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దావూద్ ఖాన్ గూడ సర్వేనెంబర్ రెండులో మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో దావూద్ ఖాన్ గూడ భూబా ధితులు గుడ్ల శ్రీనివాస్, కర్రె ఉమాకాంత్, కర్రే రమేష్, కర్రే సురేష్, విజయలక్ష్మి తో కలిసి ఆయన బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి భూపాధితులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైసమ్మ తల్లి దయవల్ల నియోజకవర్గం లోని ప్రజలతోపాటు దావూద్ ఖాన్ గూడా ప్రజలు చల్లగా వర్ధిల్లాలని ఆయన వేడుకున్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగారెడ్డి, నియోజకవర్గం నాయకులు ఏనుగు జంగారెడ్డి, కప్పాటి పాండురంగారెడ్డి, కృష్ణా నాయక్, జగన్, గోవర్ధన్, రాఘవేందర్ రెడ్డి, బాలకృష్ణ, వరుణ్ రెడ్డి, చిత్రం కుటుంబ సభ్యులు, భూబా ధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ఆరవ పూజ



గండిపేట్, జూలై 26 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆరో పూజ ఘనంగా ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు అమ్మవారికి ఉదయం కుంకుమార్చన హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్, చంటిబాబు, శ్రీకాంత్, గోల్కొండ టెంపుల్ ప్రొఫెషనల్ వర్కర్స్ ప్రెసిడెంట్ సాయిబాబా చారి, గోల్కొండ కోట పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి విశ్వకర్మ అధ్యక్షులు శ్రీకాంత్ చారి, మహంకాళి అమ్మ వారి పూజారి సురేష్ చారి, శివ చారి, విజయ్, వినోద్, నవీన్, అశోక్, శివశంకర్ రేణుక తదితరులు పాల్గొన్నారు. దర్బార్ మైసమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన సాయిబాబా చారి... బోనాల జాతరలో భాగంగా కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారికి గోల్కొండ టెంపుల్ ప్రొఫెషనల్ వర్కర్స్ ప్రెసిడెంట్ సాయిబాబా చారి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమర్ సింగ్ శ్రీకాంత్ చారి, సురేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో మహిళలకు జరిగిన అన్యాయం పై మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు "డా.శిల్పా రెడ్డి"



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ "అబద్ధాల పుట్టా"18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటీలేవి..? రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు అన్నరు..ఆ సంగతేంది..? రాష్ట్రంలోని ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటిరి.. మరి వాటి ప్రతిపాదనలేవి..? నిధులెక్కడ..? మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 సాయం చేస్తామని చెప్పిన మీరు.. బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు..?పింఛనుదారులకు నెలకు రూ.4,000 పింఛను అని ఎన్నికల ముందు చెప్పిన్రు.. బడ్జెట్ లో ఆ ఊసేలేదు..

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి ఉచిత కంటి ఆపరేషన్ విజయవంతం

**- 115 మంది పేషెంట్లకు కంటి శుక్లాల సర్జరీ ప్రిపేర్ చేయడం జరిగింది.**
**- 840 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ.**





కల్వకుర్తి వెల్దండ జులై 25 ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో గత కొన్ని రోజులుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం కొనసాగుతుంది. జంగయ్య తండ్రి పేరు లింగయ్య సుంకిరెడ్డి అంటే సేవ ,సేవ అంటే సుంకిరెడ్డి అని గుర్తు చేసుకునేలా సేవలు అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కల్వకుర్తి ముద్దు బిడ్డ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఎన్నో మంచి కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన జంగయ్య .ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు.ఇంకా రెండు రోజుల పాటు (ఈనెల 27 వరకు) కొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిబిరం.(6 రోజులలో) దాదాపు 1500(పదిహేను వందల)మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా నూట పదిహేను (115)మంది పేషెంట్లకు కంటి శుక్లాల సర్జరీ ప్రిపేర్ చేయడం జరిగిందని,వీళ్ళందరికీ కంటి శుక్లాలకు సర్జరీల ప్రక్రియ ప్రారంభం అయింది.వీరితో పాటు 840 (ఎనిమిది వందల నలభై )మందికి పైగా కంటి అద్దాల పంపిణీ.160(నూట అరవై)కి పైగా పేషెంట్లని చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది అని,ఈ కంటి వైద్య శిబిరం ఈ నెల 27 తారీఖు వరకు కొనసాగనుంది. అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రాంత నిరుపేద ప్రజల కోసం నిర్వర్తిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల్లోకి విజయవంతం అయింది.

## రోడ్డు ప్రమాదంలో కోరుట్లకు చెందిన బీటెక్ విద్యార్థి దుర్మరణం



కోరుట్ల జులై 25 నిజం చెపుతా%శీ% న్యూస్ స్నేహితుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లి హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన పొత్కూరి హర్షవర్ధన్ రెడ్డి (22) దుర్మరణం పాలైన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. సంగెం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి %-% స్వప్న ల కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి హైదరాబాదులోని అనురాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ లో బీటెక్ చదువుతున్నాడు. నిన్న రాత్రి స్నేహితుడు పుట్టినరోజు వేడుకలు జరుపుకోగా, ఆ వేడుకలకు తన స్నేహితునితో కలిసి హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో హర్షవర్ధన్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇనుప కంచెకు ఢీకొనడంతో హర్షవర్ధన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అటు స్నేహితులు హర్షవర్ధన్ రెడ్డి అకాల మృతి పట్ల శోకసంద్రంలో మునిగిపోయారు.

## కల్వకుర్తి నుండి జాతీయ రహదారి లా విస్తీర్ణం చేయండి

**- కేంద్ర రోడ్ రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి ని కోరిన జిల్లా బిజెపి నాయకులు.**



కల్వకుర్తి జులై 25 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి ను కలిసి తన చాంబర్ లో మెమొరండం ఇచ్చిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు కల్లోజు ఆచారి కేంద్రమంత్రి ని వివరించడం జరిగింది.తుక్కుగూడ నుండి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారులను నిర్మించాలని, కల్వకుర్తి నుండి శ్రీశైలం రహదారిని నాలుగు లైన్లు రహదారి మంజూరు చేయాలని కోరడం జరిగింది.కేంద్ర మంత్రి నితిన్ గట్కరి కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు,శ్రీవర్ధన్ రెడ్డి, సోలంకి శ్రీనివాస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సర్దార్ పాపన్న అవార్డ్స్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25, ( నిజం న్యూస్) జైహింద్ పిక్చర్స్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో తెలుగు ఫిలిం చాంబర్ బంజారాహిల్స్ ఫిలింనగర్ లో కార్యక్రమం సంబంధించి మర్యాదపూర్వకంగా తెలంగాణ ఉద్యమకారుడు ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి ఆహ్వానించిన పంజాల జైహింద్ గౌడ్ సినీ హీరో నిర్మాత సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు రామోజీ, బీజేపీ నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు, లోకేష్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అవగహన సదస్సు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 25 ( నిజం న్యూస్)మండలం నారాయణపేట మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన అవగాహన సదస్సు లో భాగంగా, చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సింహులు:- పిల్లలను ఉద్దేశించి పిల్లలకు స్వేచ్ఛ , అభివృద్ధి అని బాలల హక్కు ల సంరక్షణఅర్థం నారాయణ్ పెట్ లో బాల రాక్షక్ భవన్ వుంది ఈ భవన్ లో బాలలకు ఎలాంటి సమస్యా లు వునా ఇరువై నాలుగు గంటలు అందుబాటులో చైల్డ్ హెల్ప్ లైన్ (1098)సిబ్బంది ఉంటారు డే అండ్ నైట్ కాల్ చేసిన వెంటనే సమస్యలో వున బాలలకు రక్షణ ,సంరక్షణ కల్పిస్తారమని. ప్రతి ఒక్కరు చదువుకు దూరం కాకూడదని బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేటట్టు చూసే బాధ్యత మన అందరిది. బాల్య వివాహాలు చేసుకుంటే బాలికల జీవితం అంధకారంలోకి నెటి వేయబడుతుందని బాల్యవిహాలు చేసుకోకూడదని పిల్లలకి సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ (1098) ఉపయోగించే విధానం, మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పిల్లలకు కల్పించు సదుపాయాలు గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భారతి:- లవ్ అండ్ అట్రాక్షన్ లోను కాకూడదని ,దీనివల్ల జీవిత అంధకారంలోకి నెట్టివేయబడు తుందని,మంచి ఆలోచనలతో మంచి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. పిల్లలకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు చదువుకు దూరం కాకూడదని , గురించి వివరించారు. . ఈ కార్యక్రమంలో శ్రీమతి విజయ మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ శశిరేఖ నరసింహ నర్సింలు ప్రతాప్ లక్ష్మణ్ శ్రీదేవి ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు

## ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు. షి టీమ్ పోలీసులు




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 25 (నిజం న్యూస్)జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకుబుధవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని ఏక్లాస్ పూర్ రోడ్డు లో గల శ్రీ బాలాజీ ఐటిఐ కాలేజీలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర విషయాలపై విద్యార్థులకు షీ టీం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు సమీనా, చెన్నయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి కోసం పదివేల కోట్లు

- ఈ బడ్జెట్ తో మరింత అభివృద్ధి కానున్న హైదరాబాద్
- గ్రేటర్ పరిధిలో పుంజుకోనున్న రియల్ ఎస్టేట్
- మెట్రో విస్తరణకు తాగునీటి కోసం అధిక నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం.
- శివారు ప్రాంతాలకు మౌలిక వసతులు.
- హైదరాబాదుకు అమరావతి పోటీనే కాదంటున్న నిపుణులు
- ప్రముఖ రియల్టర్, నరసయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో హైదరాబాదు మహానగరానికి అధిక నిధులు కేటాయించింది. బడ్జెట్ మొత్తంలో హైదరాబాదు నగరానికి "పదివేల కోట్లు" కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం హౌరా అనిపించింది. హైదరాబాదు శివారు ప్రాంతాలకు మంచినీటి సరఫరాను , రోడ్లు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఏకంగా 3385 కోట్లు కేటాయించ గా మెట్రో విస్తరణకు అధిక నిధులు కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో హెచ్ఎండిఏ పరిధిలో మౌలిక వసతులకు 500 కోట్లు, మెట్రో వాటర్ వరుసకు 3385 కోట్లు నూతనంగా ఏర్పడిన హైడ్రాకు 200 కోట్లు, మెట్రో విస్తరణకు 100 కోట్లు, అవుటర్ రింగ్ రోడ్డు అభివృద్ధి కొరకు 200 కోట్లు ,హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం 500 కోట్లు, ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణ కోసం మరో 500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్పోర్ట్ 50 కోట్లు,మూసి రివర్ అభివృద్ధి కోసం 1500 కోట్లు కేటాయించి హైదరాబాదు నగరాన్ని విశ్వ నగరంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హైదరాబాదుకు అమరావతి పోటీనే కాదు,ప్రముఖ రియల్టర్ నరసయ్య హైదరాబాదు మహానగరానికి అమరావతి పోటీనే కాదని ప్రముఖ రియల్టర్ ఎం నరసయ్య అభిప్రాయ పడ్డారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పదివేల కోట్ల రూపాయలను కేవలం హైదరాబాదు మహా నగరానికి కేటాయించడంతో హైదరాబాద్ అభివృద్ధి మరింత శరవేగంగా జరగనున్నదని ఆయన తెలిపారు. రియల్ ఎస్టేట్ హైదరాబాదులో తగ్గుముఖం పట్టిందని కొంతమంది మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఇన్వెస్టర్లు అర్థం చేసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి సర్కారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ తో హైదరాబాదు రూప రేఖలు మరింత మారనున్నాయని ఆయన వెల్లడించారు. స్థిరమైన మార్కెట్కు హైదరాబాదు కేంద్రంగా ఉందని అంతర్జాతీయంగా ఒడిదొడుకులు ఎదురైనా హైదరాబాద్ మార్కెట్ నిలకడగా ఉందని ఆయన వెల్లడించారు. హైదరాబాదు శివారులో కేవలం 30 వేల రూపాయలు గజం ధర ఉన్న ప్రాంతాలలో ఇంటి నిర్మాణం చేస్తుండగా అమరావతిలో లక్ష రూపాయల వరకు వెచ్చించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.మధ్యతరగతికి ,సామాన్యులకు అందుబాటులో హైదరాబాద్ ధరలు ఇప్పటికీ ఉన్నాయని ఇన్వెస్టర్లు హైదరాబాదును ఎన్నుకోవడం ద్వారానే మంచి లాభాలు పొందుతారని నరసయ్య వెల్లడించారు.

## చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పోచమ్మ గుడిని సందర్శించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్)ఈనెల%శీ28ది% అనగా ఆదివారముజరిగే బోనాల పండుగసందర్భంగా కుషాయిగూడ పోచమ్మ గుడిని సందర్శించిన కార్పోరేటర్ బొంతు శ్రీదేవి,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గుడి పరిసర ప్రాంతాలను పరిశీలించి గుడికి కావలసిన సౌకర్యాలు.గుడి ఆవరణలోని డస్ట్ తో కూడిన రోడ్స్, గాని వాటర్, లైటింగ్స్, గుడి అలంకరణ, ట్రాఫిక్ నియంతరణ ఎమర్జెన్సీ రోడ్ల మరమ్మత్తులు అన్ని రంగాల అధికారుల తో మాట్లాడి పనులు త్వరగా చేపట్టాలని కోరడం జరిగింది. వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి బోనాలు (ఒడి బియ్యం)సమర్పించుకుంటారని వారికిస్పెషల్ లైన్స్ ఏర్పాట్లు చేయాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు చూస్తామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు .

## పన్నాల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25, ( నిజం న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## బట్టి మాటలన్నీ ఉత్త మాటలే - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 25, (నిజం చెబుతాం):-తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద గురువారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నామ్ చేస్తూ బుధవారం అసెంబ్లీలో పెట్టిన తీర్మానం వెనుక ఉన్న గూడుపుఠాణి ఏంటో తెలంగాణ ప్రజలకు తేటతెల్లం అయ్యిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలనుండి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ చేసిన కుట్రలో భాగమే అని అన్నారు.

## కార్గిల్ విజయ్ దివాస్ ఛత్రపతి శివాజీ విగ్రహం, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్)కార్గిల్ లో పాకిస్తాన్ పై యుద్ధం చేసి, మన సైన్యం, మన భూ భాగాన్ని స్వాధీనపరచుకున్న రోజు, 1999 ,జూలై ,26 తేది.ఈసందర్భాన్ని పురస్కరించుకొని యుద్ధం లో విజయం సాధించిన రోజు కావున విజయ్ దివస్ గుర్తుగా, జూలై,26 వ తేదీన రామంతపూర్ , ఛత్రపతి శివాజీ విగ్రహం దగ్గర " కార్గిల్ విజయ్ దివస్ " కార్యక్రమం జరుగునుఇట్టి కార్యక్రమానికి దేశభక్తులు, ఉప్పల్ బిజెపి పార్టీ శ్రేణులందరూ ఉదయము 9:30 గంటలకల్లా రావాలని బిజెపి నాయకులు మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు,

## సిరికొండ మండలంలో కలెక్టర్ విస్తృత తనిఖీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 25, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా మారుమూల ప్రాంతమైన సిరికొండ మండలంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం విస్తృత తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రజా పాలన సేవా కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాల వాటిని ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగురావ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం ఉన్నారు.

## నటుడు తనికెళ్ల భరణికి డాక్టరేట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25,( నిజం న్యూస్ )ప్రముఖ నటుడు తనికెళ్ల భరణికి వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ను ప్రకటించింది. ఆగస్టు 3న శనివారం వరంగల్లో జరిగే యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలో భరణికి డాక్టరేట్ను ప్రదానం చేయనున్నారు. దాదాపు 800 సినిమాల్లో భరణి నటించారు. నటుడిగానే కాకుండా కవి, మాటల రచయిత, రంగస్థల నటుడు, దర్శకుడిగానూ ఆయన ఎంతో కీర్తి సాధించారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25, ( నిజం న్యూస్) రామాంతపూర్ డివిజన్ ,భరత్ నగర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజలో గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు ,సాయి జేన్ శేకర్ ,రాజు యాదవ్ ,సురం శంకర్ ,బోసాని పవన్,మందపాటి శ్రీనివాస్ రెడ్డి , రాజు , సంతోష్ , ప్రవీణ్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు,

## ఆపదలో అండగా అందరివాడు పరమేశన్న



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 25, ( నిజం న్యూస్) నిత్యం వందలాది మంది ప్రజలు... ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య. అందరివాడుగా అభిమానించే నా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ప్రతి రోజు ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తూనే ఉన్నా. ప్రజా పాలన అంటేనే ప్రజా సమస్యల పరిష్కారం అన్న సీఎం రేవంతన్న మాటల స్ఫూర్తిగా ముందుకు పోతున్నాం. రేవంతన్న సహకారం... ఉప్పల్ నియోజకవర్గ ప్రజల అభిమానం... ప్రజా సమస్యలపై ప్రతి రోజు పోరాటమే